నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 13, అక్టోబర్ 2023 16 పేజీలు



# మిర్యాలగూడ అభివృద్ధి పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్



మిర్యాలగూడ క్రైం, ప్రభాతవార్త : మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్వర్యంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో జరిగిన, జరగబోతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పుస్తక రూపంలో తీసకొచ్చిన దృశ్య పుస్తకాన్ని రాష్ట్ర ఐటి పురపాలకశాఖ మంత్రి కె.తారక రామారావు గురువారం హైద్రాబాద్‌లో పుస్తకావిష్కరించారు.

2లో...

# వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు





- అసంతృప్తులను బుజ్జగించేందుకు జానాకు బాధ్యతలు
- కమిటీల్లో తగిన ప్రాధాన్యత
- కమిటీల్లో చర్చించి ఉమ్మడి నిర్ణయం

ప్రభాతవార్త సూర్యాపేట : రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థులను ప్రకటించే దగ్గర నుంచి ఆ తరువాత జరిగే పరిణామాలను సైతం పార్టీకి అనుకూలంగా మార్చుకునేందుకు కాంగ్రెస్ అధిష్టానం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది. ముందుగా టికెట్లను ఆశించే ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆ తరువాత రాష్ట్రస్థాయిలో ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ కేంద్ర స్థాయిలో సెంట్రల్ ఎన్నికల కమిటీని ఏర్పాటు చేసి అభ్యర్థుల టికెట్ల ఖరారుకు పక్కా ప్రణాళిక రూపొందించారు. అభ్యర్థుల ఖరారు తరువాత ఏర్పడే అసంతృప్తులు అసమ్మతులను చల్లార్చేందుకు పార్టీ అధిష్టానం మరో అడుగు ముందుకేసి దూరదృష్టితో పోర్‌మెన్ కమిటీని ఏర్పాటు చేసింది.

వివరాలు 2 పేజీలో...

# సోమవారం ప్రజావాణి రద్దు



సూర్యాపేట, ప్రభాతవార్త : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా అధికారులు వారికి కేటాయించిన విధులలో పూర్తిగా నిమగ్నమై ఉన్నందున వచ్చే 16వ తేదీ సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించగలరని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# తండ్రిని చంపిన తనయుడు



పెద్దవూర, ప్రభాతవార్త : మండలంలోని పోతునూరు గ్రామానికి చెందిన బొడ్డు రాజబాబు తండ్రి వెంకటయ్యను రాయితో కొట్టడంతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.

2లో...



# 31 లక్షల విలువ గల గంజాయి పట్టివేత

## ముగ్గురు నిందితుల అరెస్ట్

సూర్యాపేట క్రైం, ప్రభాతవార్త : 31లక్షల విలువ గల గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించిన సంఘటన గురువారం మండల పరిధిలో రామాపురం క్రాస్ రోడ్డు వద్ద చోటుచేసుకుంది.

2లో...



# వెయ్..విజిలెయ్




## ప్రజల చేతికి బ్రహ్మాస్త్రం

- సి విజిల్ యాప్‌పై పెరుగుతున్న అవగాహన
- ప్రతీ పోలింగ్ బూత్‌లో 50 మంది యువకుల ఎంపిక
- అభ్యర్థుల ప్రలోభాలపై పెరుగుతున్న నిఘా

నల్లగొండ, ప్రభాతవార్త : ఎన్నికలలో అక్రమాలు.. ప్రలోభాలు.. విద్వేషపూరిత ప్రసంగాలను నిఘా నేత్రం వెంటాడబోతోంది. ఎలక్షన్ కమిషన్ తెచ్చిన సి-విజిల్ యాప్ వినియోగం పెరుగుతుండడం, అభ్యర్థులను ముచ్చేమటలు పట్టిస్తోంది. ఒక్క ఫొటోతో యావత్ ఎలక్షన్ కమిషన్ స్పదించేలా ఏర్పాటు చేసిన ఈ యాప్‌పై అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతీ పోలింగ్ బూత్‌లో 50 మందికి తగ్గకుండా యువతను ఎంపిక చేసి ఈ యాప్‌ను వినియోగించేలా కృషి చేస్తున్నారు. దీంతో గల్లిలో జరిగిన అక్రమాలు సైతం క్షణాల్లో డిల్లీ వరకూ చేరబోతున్నాయి. గత ఎన్నికల కన్నా ఈ ఎన్నికలలో ఈయాప్ వినియోగం పెరుగుతుండటం రాజకీయ పార్టీలకు మింగుడు పడని వ్యవహారంగా మారింది.

2లో...

# వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ఉద్దండులు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి నాయకత్వంలో మరో ముగ్గురు సభ్యులతో కమిటీని ఎన్నిక చేసి అసంతృప్తులు, అసమ్మతివాదులను బుజ్జగించే బాధ్యతలను అప్పగించారు. కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికే సెంట్రల్ ఎన్నికల కమిటీలో నల్లగొండ ఎంపి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సభ్యుడిగా అవకాశం కల్పించారు. అదే విధంగా అసంతృప్తులను బుజ్జగించే కమిటీ బాధ్యతలను జానారెడ్డికి అప్పగించడం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు తగిన ప్రాధాన్యత కల్పించారు. వీరిరువురు సీనియర్ పార్టీ నాయకులు కావడంతో పార్టీ అధిష్టానం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే జానారెడ్డికి అసంతృప్తులను బుజ్జగించే బాధ్యతలు అప్పగించి పార్టీలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసేలా చర్యలు చేపట్టింది. జానారెడ్డి బాధ్యతలు తీసుకున్న అనంతరం హైద్రాబాద్‌లో గురువారం కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. మాణిక్యరావుఠాక్రే, దిబ్లాక్ మున్షి, మీనాక్షి నటరాజన్, పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. అభ్యర్థులను ఖరారు చేసిన అనంతరం అసంతృప్తి, అసమ్మతివాదులతో చర్చించి సమన్వయపర్చి భవిష్యత్‌లో సముచిత ప్రాధాన్యత కల్పించాలని హామీలిచ్చేందుకు నిర్ణయించారు. కాంగ్రెస్ తరుపున టికెట్లు ఆశించే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. టికెట్లు ఖరారు కాగానే అసంతృప్తులు ఏర్పడడం సహజం. ఈ క్రమంలో వ్యూహాత్మకంగా వ్యవహరించేందుకు బుజ్జగించేందుకు కమిటీ చర్యలు చేపట్టింది. టికెట్లు రాని వారికి పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్పోరేషన్లు, పార్టీ పదవులు ఇవ్వనున్నట్లు సదరు కమిటీ హామీనివ్వనుంది. ఈ కమిటీ ఏర్పాట్లు కాంగ్రెస్‌కు ప్రయోజనాన్ని కలిగిస్తుందని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు ఉన్నాయని భావిస్తున్న కాంగ్రెస్ ఎన్నికలకు సంబంధించిన అంశాలన్ని కమిటీల్లో చర్చించి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంటున్నారు. సదరు నిర్ణయాలు పార్టీపై ప్రభావం చూపకుండా ఉంటుందని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో అసంతృప్తి జ్వాలలు ఉన్నాయో బుజ్జగింపుల కమిటీ పరిశీలించి సమన్వయపర్చే చర్యలు చేపట్టింది. ఈ నెల 14 తరువాత కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు ఖరారు చేయనుంది. వడపోత, కసరత్తు పూర్తయింది. ఎన్నికల కమిటీల్లో పలు దఫాలు చర్చించారు. ఇక ప్రకటించడమే మిగిలింది. ఇదిలా ఉండగా ఎన్నికల్లో బిఆర్ఎస్ వైఫల్యాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు కాంగ్రెస్ సమాయత్తమవుతుంది. ప్రభుత్వ అవినీతిని దళితబంధు, డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో చోటు చేసుకున్న అవకతవకలు తదితర అంశాలపై విస్తృతంగా ప్రచారం చేయనుంది. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయలేదు. ఎన్నికల్లో యువతను తమ వైపు తిప్పుకునేందుకు నిరుద్యోగ భృతి విషయంలో ప్రభుత్వం విఫలమైందనే అంశాన్ని కాంగ్రెస్ ప్రచారం చేయనుంది. టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకవడంతో పరీక్షలు రద్దు చేయడంతో నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారు. కనీసం నష్టపరిహారం కూడా చెల్లించలేదనే విషయాన్ని ప్రచారం చేస్తున్నారు. కాగా కాంగ్రెస్ బస్సు యాత్ర కూడా దసరా పర్వదినం తరువాతే చేపట్టనున్నారు. ఈ లోపు అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో భాగంగానే బస్సు యాత్ర చేపట్టే దిశగా కాంగ్రెస్ యోచిస్తుంది. బస్సు యాత్ర చేపట్టి అందరిని ఒకతాటిపైకి తెచ్చి ఐక్యతారాగం ఆలపించేందుకు పార్టీ అధిష్టానం నిర్ణయించింది. అదే విధంగా బిజెపి కూడా ఈ నెల 16 తరుతవాత అభ్యర్థులను ప్రకటించనుంది. కసరత్తు కొలిక్కి వచ్చింది. ప్రభుత్వ వైఫల్యాలనే ప్రచార ఆయుధాలుగా మలుపుకొని ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లేందుకు బిజెపి సిద్ధమవుతుంది. ఈ మేరకు కమిటీలను కూడా పార్టీ అధిష్టానం ఎన్నిక చేసిన సంగతి తెలిసిందే. గత పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొంది బిఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేల విషయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బిజెపి ప్రణాళికతో ముందుకు సాగనుంది. ఈ నెల 14 తరువాత కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల పేర్లు ప్రకటించనున్నందున ప్రచార హోరు మరింత పెరగనుంది.

## తరచూ గొడవల కారణంగా తండ్రిని చంపిన తనయుడు

మొదటి పేజీ తరువాయి

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొడ్డు రాజబాబు అను అతను లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఐదు సంవత్సరాల క్రితం భార్యతో గొడవలు పడి, భార్య పిల్లలను వదిలేసి ప్రస్తుతం తన తల్లిదండ్రులతో కలిసి పోతునూర్‌లో ఉంటునా న్నడు. తరచుగా రాజబాబు తన తల్లిదండ్రులతో గొడవలు పడుతూ వారిని ఇబ్బంది పెట్టేవాడు. అదే క్రమంలో బుధవారం ఉదయం 11గంటల సమయంలో రాజబాబు తన తం డ్రి అయిన వెంకటయ్య(55) అతనితో మళ్లీ గొడవపడి అతన్ని రాయితో తలపై కొట్టినాడు. అంతే కాకుండా రెండు సార్లు సిమెంట్ రోడ్డు మీద ఎత్తివేయడంతో వెంకటయ్య తలకు గాయమై స్పృహతప్పి పడిపోయాడు. అతన్ని మొదట నాగార్జునసాగర్ అసుపత్రికి తరలించి అనంతరం హైద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా బుధవారం సాయంత్రం చనిపోయారు. మృతుడి భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు. మృతుడికి ముగ్గురు అబ్బాయిలు, ఒక అమ్మాయి సంతానం కలరు.

## మిర్యాలగూడ అభివృద్ధి పుస్తకాన్ని అవిష్కరించిన మంత్రి కెటిఆర్



**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్వర్యంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో జరిగిన, జరగబోతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పుస్తక రూపంలో తీసకొచ్చిన దృశ్య పుస్తకాన్ని రాష్ట్ర ఐటి పురపాలకశాఖ మంత్రి కె.తారక రామారావు గురువారం హైద్రాబాద్‌లో పుస్తకావిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తొమ్మిదేళ్ల పాలనలో మిర్యాలగూడ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై దృశ్యాలతో పుస్తక రూపాన ఇచ్చారని అయన తెలిపారు. మంత్రి భాస్కర్‌రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, వనమా వెంకటేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజులున్నారు.

# వెయ్..విజిలెయ్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా ఉండేందుకు నిబంధనలు రాజకీయ పార్టీలు ఉల్లంఘించకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం సీ విజిల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా ప్రతి ఒక్క పౌరుడు తన దృష్టికి వచ్చిన ఎన్నికల ఉల్లంఘన కార్యక్రమాలను ఫిర్యాదు చేయవచ్చు. ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘన, అభ్యర్థుల దృష్ప్రవర్తన సంబంధిత ఫొటోలు, వీడియోలను సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే.. ఫిర్యాదు అందిన వంద నిమిషాల్లో ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటారు. ప్రజలు తమ దగ్గర స్మార్ట్ ఫోన్ ఉంటే గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. అయితే మీ ఫోన్‌లో స్పీడ్ ఎక్కువగా ఉండే ఇంటర్నెట్ కనెక్షన్, జీపీఎస్ యాక్సెస్ తప్పనిసరి. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ జెల్లీబీన్ కంటే ఎక్కువగానే ఉండాలి. అన్ని స్మార్ట్ ఫోన్లకు ఈ యాప్ సపోర్ట్ చేస్తుంది. ఎన్నికల్లో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే రహస్యంగా ఫొటోలు తీయాలి. వాటిని సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసి వివరాలు తెలపాలి. రెండు నిముషాల నిడివిగల వీడియో కూడా అప్‌లోడ్ చేయొచ్చు. ఫొటోలు, వీడియోలు అప్‌లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్‌లో ఉండాలి. అభ్యర్థులు, స్థానిక నాయకులు ఎవరైనా వచ్చి తమ పార్టీకే ఓటు వేయాలని డబ్బులు పంచేందుకు ప్రయత్నించినా మీరు కంప్లైంట్ చేయొచ్చు. అంతేకాదు.. ఎవరైనా సభలు, సమావేశాల్లో విద్వేషపూరితంగా కామెంట్లు చేసినా ఫిర్యాదు ఇవ్వొచ్చు. మీరు పంపిన ఫొటోలు, వీడియోలు నేరుగా భారత, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వెళ్తాయి. జీపీఎస్ ట్రాక్ చేసి లొకేషన్ మ్యాప్ చేస్తారు. అక్కడ్నుంచి సమీపంలో ఉన్న డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్‌కు వెళ్తాయి. వాటిని మీ లొకేషన్‌కు దగ్గర్లో ఉండే ఎన్నికల బృందాలకు సంబంధిత అధికారులకు పంపిస్తారు. వెంటనే స్పెషల్ పార్టీ రంగంలోకి దిగి అక్రమాలను అడ్డుకుంటాయి. ఇప్పటి వరకు కొన్ని ఫిర్యాదులపై ఇలాగే చర్యలు తీసుకున్నారు. ఇదంతా కొన్ని నిమిషాల్లోనే జరిగిపోతుంది. మీరు కంప్లైంట్ ఇచ్చినప్పుడు మీకు యూనిక్ ఐడీ వస్తుంది. ఆ ఐడీ ద్వారా మీ కంప్లైంట్ స్టేటస్ తెలుసుకోవచ్చు. కంప్లైంట్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయి. ఎలాంటి చర్యలు తీసుకున్నారో కూడా మీకు ఫీడ్ బ్యాక్ వస్తుంది. బాధ్యతగల పౌరులు ఈ యాప్‌ను ఉపయోగించుకుంటే ఎన్నికల్లోత నాయకుల అక్రమాలకు అడ్డుకట్ట పడ్డట్టే. కాబట్టి బాధ్యత గల పౌరులుగా మీరు కూడా ఎన్నికల్లో అక్రమాలపై కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సంబంధిత అధికారలు తెలుపుతున్నారు. ఈ యాప్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నిర్మూలించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు.

# మీడియా సెంటర్ ప్రారంభం

### ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి : జిల్లా ఎన్నికల అధికారి



**సూర్యాపేట అక్టోబర్ 12 ప్రభాతవార్త :** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా మీడియా సెంటర్,ఎంసి.ఎంసి. కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తో కలసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎన్నికల సమాచారం మీడియాకు సెంటర్ ద్వారా అందచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర చాలా కీలకమని, దేశపాలన, పౌరులకు సేవలు అందించుటలో మీడియా ఫోర్త్ ఎస్టేట్ గా నిలుస్తుందని అన్నారు. ఈ కేంద్రం ద్వారా జిల్లాకు సంబంధించిన పెయిడ్ న్యూస్, ఫిర్యాదులు వాటి సమస్యలు పరిశీలించడం అలాగే దినపత్రికలలో వచ్చే వార్తలు, ఎల్కక్ట్రానిక్, కేబుల్ ప్రకటనలు పరిశీలన చేస్తామని అన్నారు. మీడియా సెంటర్ లో సిబ్బంది తో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల వారీగా ఎన్నికల సమాచారాన్ని అందుబాటులో ఉంచుతామని మీడియా ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అంతట ఎం.సి.సి. అమలులో ఉన్నదని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ ఏ. రమేష్ కుమార్, డి.ఈ. ఐ ఈ మల్లేశం, సి.పి.ఓ వెంకటేశ్వర్లు, సంక్షేమ అధికారి జ్యోతి పద్మ, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# 31 లక్షల విలువ గల గంజాయి పట్టివేత



మొదటి పేజీ తరువాయి

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫ్‌ఖాన్, మహమ్మద్ ఇమ్రాన్ వృత్తి రీత్యా ఒకరు డ్రైవర్,మరొకరు చేపల వ్యాపారం చేస్తూ ఉండేవారు. చెడు అలవాట్లకు అలవాటు పడిన వారు దొడ్డి దారిలో డబ్బు సంపాదించాలని నిర్ణయించుకుంటారు. అందుకు గాను వారు అసిఫ్‌ఖాన్ యొక్క మారుతి సుజుకి కారు ఎంహెచ్ 02/ జెపీ/ 2474లో ముంబాయి నుండి బయలుదేరి ఒరిస్సా స్టేట్‌లోని తప్త:పని అనే ఏరియాకు చేరుకుని అక్కడ ఒక గుర్తు తెలియని వ్యక్తి నుండి కిలో గంజాయి రూ.1000 చొప్పున మొత్తం 125 కిలోలు మొత్తము 61 పాకెట్‌లు 58 ప్యాకెట్లు 2.050 కిలోలు 2 ప్యాకెట్లు 2.100 కిలోలు, 1 ప్యాకెట్ 2 కిలోలు కొనుగోలు చేసి కారు వెనుక డిక్కీ, వెనుక సీటు కింద కనపడకుండా తీసుకుని వస్తుంటారు. ఒరిస్సా నుండి అసిఫ్‌ఖాన్ డ్రైవింగ్ చేసుకుంటూ ఇమ్రాన్ పక్క సీటులో కూర్చిని గంజాయిని ముంబాయికి తీసుకొని వస్తూ మార్గమధ్యంలో పోలీసుల కంట పడకుండా తప్పించుకుంటూ అక్కడ అక్కడ ఆపుకొని , పోలీస్ వారి కదలికలను గమనించుకుంటూ వస్తుండగా నిన్నటి రోజు సాయంత్రం రామాపురం క్రాస్ రోడ్డు వద్దకు వచ్చేసరికి పోలీసువారు కారును ఆపే ప్రయత్నం చేయగా పోలీస్ వారి నుండి తప్పించుపోవాలని ఉద్దేశంతో కారును అతివేగంగం నడిపి అదుపు తప్పి ఎదురుగా వస్తున్న లారీకి డీ కొట్టడంతో అక్కడిక్కడే కారు ఆగిపోయింది. దీంతో కోదాడ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సమక్షంలో నిందుతల నుండి గంజాయినీ, కారును స్వాదీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగింది. నిందితుల వివరాలు: ఆసిఫ్‌ఖాన్, వయస్సు 31సం, ముస్లిం, వృత్తి డ్రైవర్, నివాసం: పిడీ మిల్‌రోడ్ చీజ్ బందర్, ముంబై, మహారాష్ట్ర 2. మహమ్మద్ ఇమ్రాన్, వయస్సు 24 వృత్తి: చేపల వ్యాపారము, నివాసం: పంచ్‌నాల్, సిద్దారథనగర్, టాటా నగర్, గోవింద్ వెస్ట్ ముంజై, మహారాష్ట్ర, స్వాదీనము వివరాల: గంజాయి మొత్తం 125 కిలోలు విలువ సుమారు రూ. 31,25,000, మారుతీ సుజుకి కారు, మూడు సెల్‌ఫోన్‌లు స్వాదీన పరుచుకున్నట్టు పోలీసులు తెలిపారు.

# ఘనంగా బతుకమ్మ సంబురాలు







*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 12:*
హాలియా మున్సిపాలిటీలోని అల్వా జూనియర్, ఎమ్‌సీఎం డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాలియా ఎస్.ఐ. శోభన్‌బాబు పాల్గొని మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల, అడపడుచుల సంప్రదాయానికి ప్రతిక అని, ప్రజలందరూ సంతోషంగా బతుకమ్మ పండుగను జరుపుకోవాలని అకాక్షించారు. అదే విధంగా విద్యార్థుల భవిష్యత్ ప్రణాళిక ఎలా ఉండాలో తెలియజేశారు. అనంతరం ఎస్.ఐ. శోభన్‌బాబును శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కుక్కడాల సాయప్రకాష్, అర్‌ఎస్‌ఎస్ ప్రొగ్రాం అఫీసర్ గంపల సత్యనారాయణ, అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణవేణి పాఠశాలలో:** హాలియాలోని కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మ సంబరాలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా రక రకాల పువ్వులతో చేసిన బతుకమ్మలను అందంగా అలకరించి సంప్రదాయ దుస్తులతో బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ అలరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఏవో సతీష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**టైం పాఠశాలలో:** టైం పాఠశాలలో బతుకమ్మ, దసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ మందా నరేందర్‌రెడ్డి, కోటిరెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ బతుకమ్మ అంటే ప్రకృతి పండుగ అని, ప్రకృతి లభించే రంగు రంగు పూవ్వులను సేకరించి గౌరిదేవిని పూజిస్తూ తెలంగాణలో మహిళలు గొప్పగా చేసుకునే పండుగ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**హాలియా పబ్లిక్ స్కూల్‌లో:** హాలియా పబ్లిక్ స్కూల్‌లో బతుకమ్మ సంబురాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు బతుకమ్మలను పేర్చి అటపాటలతో అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపినాయర్, డైరెక్టర్ శ్రీనివాసగుప్తా, కరస్పాండెంట్ మోహన్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఉమ్మడి జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటీవ్ అధికారి పాశం శ్రీనివాస్‌రెడ్డి

*చౌటుప్పల్, అక్టోబర్ 12 పభాతవార్త*



పాడి రైతులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ ఉమ్మడి జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటీవ్ అధికారి పాశం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎస్.లింగోటం గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ పాడి పశువులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే పాడి రైతు ఆర్థిక ప్రగతి సాధించడానికి దోహదపడుతుందన్నారు. ఈ శిబిరంలో 35 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు అందించగా, 150 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అదికారులు డా॥పృదీ వ్రాజ్, డా॥శ్రావణ్‌కుమార్, గోపాల మిత్ర సూపర్‌వైజర్ గిరిబాబు, గోపాల మిత్రులు వై.శ్రీనివాస్, ఊదరి వెంకటేష్ మహాజన్, ఎం.శంకర్, మదనాచారి తదితరులున్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుంటుంది

### : శోభ కరంద్లాజే

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 12:*
బంగారు తెలంగాణ పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఅర్ కుటుంబం దోచుకుంటుందని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శోభ కరంద్లాజే అన్నారు. గురువారం హాలియాలోని పెన్షనర్ భవన్‌లో నిర్వహించిన బీజేపీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నాలుగున్నర కోట్ల మంది ప్రజలు కోట్లాడి, అనేక మంది ప్రాణత్యాగంతో ఏర్పడిన రాష్ట్రంలో కేసీఅర్ కుటుంబ సభ్యులందరూ రాజకీయ పదవులు పొందుతున్నారని అరోపించారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఫసల్ భీమా అమలవుతున్నా ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కేసీఅర్ ఎందుకు అమలు చేయడం లేదని అమె ప్రశ్నించారు. దేశ ప్రధాన మంత్రి మోదీ రాష్ట్రానికి వస్తే ప్రోటోకాల్ ప్రకారం సీఎం కేసీఅర్ కలవాల్సి ఉన్నప్పటికీ అయన కలవకుండా నియంతలా వ్యవహారించాడన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ క్యాడెంట్ ఎవరైనా సరే గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంంలో ఏపీ



రాష్ట్ర ఉపాధ్యాక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, జిల్లా ఎన్నికల పరిశీలకులు ప్రదీప్‌కుమార్, స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ రిక్కల ఇంద్రసేనారెడ్డి, నియోజకవర్గ నాయకులు డాక్టర్ రవికుమార్‌నాయక్, కంకణాల నివేదితరెడ్డి, కొంపల్లి శ్రీనివాస్, చలమల వెంకట్‌రెడ్డి, చెన్ను వెంకట్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

*రామన్నపేట, అక్టోబరు12 ప్రభాతవార్త*




మండలంలోని నీర్నెంల గ్రామానికి చెందిన బిఆరెస్ పార్టీ యువజన నాయకుడు సుర్వి సతీష్‌గౌడ్ అనారోగ్య కారణాలతో మృతి చెందగా గురువారం స్దానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బాదిత కుటుంబాన్ని పరామర్శించి 25000/-రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట నాయకులు సత్యనారాయణ, ఆమేర్, పోచబోయిన మల్లేశం, బొల్లం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల మద్దతు బిఆర్ఎస్‌కే

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త*
ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి పధకాలు అన్ని వర్గాల వారికి చెందాలంటే మళ్ళీ కారు జోరుఅందుకోవాలనే జిల్లా మాలలంతా ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్‌కే మద్దతునిస్తామని, ఆయన ఎవరికి కారు గుర్తునిస్తే వారికే తాము మద్దతు ప్రకటిస్తామని మాల మహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు అల్లె పరమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం నార్కట్‌పల్లి మండలం మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడి ఈ మేరకు ప్రకటించారు.కార్యక్రమంలో మాలమహానాడు నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు సంద సుకేందర్, కేతారపు గోవర్ధన్, సారయ్య, హేమంత్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హాలియా కర్పెంటర్ సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 12:*



హాలియా పట్టణ కర్పెంటర్ సంఘం నూతన ప్రమాణస్వీకారాన్ని హాలియాలోని సశ్రీశ్రీశ్రీ శివ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులుగా కాతోజు ఎల్లయ్యచారి, గౌరవ అధ్యక్షులుగా మోహనాచారి, సాగారాచారి, కృష్ణమాచారి, శ్రీనివాస్‌చారి, ప్రధాన కార్యదర్శులుగా పరిపూర్ణచారి, శేఖరాచారి, కోశాధికారిగా బ్రహ్మచారి, ఉపాధ్యాక్షులుగా యాదగిరిచారి, సైదాచారి, ముఖ్య సలహా దారలుగా శ్రీనివాస్‌చారి, ద్రోణాచారి, సత్యనారాయణచారి, అంజయ్య చారిలు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో అలయ పురోహితులు గొట్టిముక్కల నర్సింహాచారి, ఐక్య సంఘం విశ్వబ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై బాలికలకు అవగాహన కలిగి ఉండాలి: సీడీపీవో

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 12:*
చట్టాలపై బాలికలకు అవగాహన కలిగి ఉండాలని సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా అనుముల మండలం కొత్తపల్లి, అనుముల పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బాలికలచే అడిపిల్లలను రక్షిద్దాం అని ప్రతిజ్ఞ చేయించారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేసుకోవాలని, బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రతి ఒక్కరూ అత్మస్థైర్యంతో ఉండాలని, అడపిల్లల కోసం ప్రభుత్వాలు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారని వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, మంజూల, వజ్రమ్మ, నాగజ్యోతి, గోవిందమ్మ, సునీత, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## భూ ఆక్రమణదారులనుండి కాపాడాలి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త*
ఎన్నో ఏళ్ళ క్రితం డిటిసిపి లేఅవుట్ లేనప్పుడు ఎకరాల్లో ఉన్న భూమిని లేఅవుట్‌గా మార్చి రోడ్లు వేసి ప్లాట్లు చేసి విక్రయిస్తే కొనుగోలు చేసి నివాసం ఉంటున్న నార్కట్‌పల్లి వాస్తవ్యులకు ఒక కొత్త చిక్కు వచ్చి పడింది.గురువారం ఇదే విషయంపై నార్కట్‌పల్లి గ్రామం అమ్మనబోలు క్రాస్ రోడ్డు కాలన వాసులు మండల తహశిల్దార్‌కు వినతి పత్రం అందజేసి తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము నివాసం ఉంటున్న కానీలో రోడ్డు ఇంకా ధరణిలో పాత యాజమానుల పేర్లమీద రావడం, వారికి రైతుబంధు సహాయం అందుతూ ఉండడంతో ఆ భూమి మాదే మీకు రిజిస్ట్రేషన్ చేయలేదని దానిని ఆక్రమించడానికి యత్నిస్తున్నారని, దనిపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని వారు ఎమ్మార్వోను కోరారు.ఫిర్యాదు అందజేసిన వారిలో కాలనీ వాసులు స్థానికులు తదితరులు ఉన్నారు.

# కౌలు రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పార్టీలను ఓడించాలి

కోదాడ రూరల్ ప్రభాతవార్త:

రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కౌలు రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పార్టీలను ఓడించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ పిలుపునిచ్చారు. గురువారం పట్టణం లోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సూర్యాపేట జిల్లా రైతు సంఘం ప్రథమ మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. కౌలు రైతుల సంక్షేమంపై అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలన్నారు. 2011 కౌలు రైతుల చట్టాన్ని సవరణ చేసి రాష్ట్రంలో భూమి ఉన్న రైతుల కొరకు అమలు చేస్తున్న రైతుబంధు, రైతు భీమా, పంటల భీమా వంటి సంక్షేమ పథకాలు కౌలు రైతులకు కూడా వర్తింపచేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర సంపదను పెంచడంలో కౌలు రైతులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఆత్మహత్యల్లో 80శాతం కౌలు రైతులూ ఉండడం పాల్పడడం బాధాకరమన్నారు. భూమిలేని కౌలు రైతులను సర్వే చేసి గ్రామసభల్లో గుర్తించి వారిని ఆదుకునేందుకు ప్రభుత్వాలు చట్టాలు తీసుకు రావాలన్నారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జెండా ఆవిష్కరించారు. రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి, సూర్యాపేట జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల, శ్రీనివాసరావు, పొనుగుపాటి వాసుదేవరావు, ప్రసాద్, హనుమంతరావు, వెంకట్ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ వార్త



## ఉపాధ్యాయుల నియామక పరీక్ష వాయిదా వేయాలి

నడిగూడెం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల నియామకపరీక్ష (టిఆర్‌టి) వాయిదా వేయాలని అభ్యర్థులు కోరుతున్నారు. నవంబర్ 30న రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో వాయిదా వేయాలంటున్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో ప్రభుత్వం టిఆర్‌టి నోటిఫికేషన్ విడుద ల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 5089 పోస్టులు భర్తీ చేసేందుకు నిర్ణయించారు. సెప్టెంబర్ 20 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ నెల 21తో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియనుంది. నవంబర్ 20 నుంచి 30 వరకు పరీక్షలు నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఎన్నికలు కావడంతో ఉద్యోగులంతా ఎన్నికల విధులకు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహించడం కష్టసాధ్యమవుతుంది. ఈ క్రమంలో పరీక్ష వాయిదా వేస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని నిరుద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేస్తున్న క్రమంలో సాంకేతిక కారణాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఎంతోమంది అభ్యర్థులు నోటిఫికేషన్ జారీ కాగానే కోచింగ్‌లకు వెళ్లారు. వేలాది రూపాయలు వెచ్చించి కోచింగ్‌లు తీసుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ కావడంతో టిఆర్‌టి పరీక్ష జరగడం కష్టసాధ్యమంటున్నారు. అధికారులు స్పందించి పరిస్థితులను గుర్తించి పరీక్ష వాయిదా వేయాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు.

# విద్యార్థులు పండుగల విశిష్టతను తెలుసుకోవాలి

### -ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

అనంతగిరి, ప్రభాతవార్త :

విద్యార్థులు పండుగల విశిష్టతను ప్రాధాన్యతను తెలుసుకోవాలని గొండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. గురువారం అనంతగిరి మండల గోండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్నారులు నిర్వహించుకున్న బతుకమ్మ పండుగ ముందస్తు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పూలనే దేవతలుగా భావించి పూజించే గొప్ప సంస్కృతి ఉన్న పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. చిన్నారులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన బతుకమ్మ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగజ్యోతి, లక్ష్మి నరసయ్య, అశోక్ రెడ్డి, మండవ ఉపేందర్, విజయ్, బాలాజీ, వెంకటరత్నం, జానకీ రాములు, రంగారావు నాగేశ్వరరావు, రజని, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకుల పూజలు

నడిగూడెం, అక్టోబర్ 12 ప్రభాతవార్త



స్థానిక శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో బిఆర్ఎస్ నాయకులు గురువారం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఎమ్మెల్యేగా తిరిగి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపొందాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి ఆయనను గెలిపించాలని తీర్మానించారు. ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉపేందర్, జలీల్, కలీల్‌అహ్మద్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విరాళంగా బియ్యం అందజేత

నడిగూడెం, అక్టోబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన ములుగూరు లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం దాత ముందుకు వచ్చి బియ్యాన్ని విరాళంగా అందచేశారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం కార్యదర్శి కన్నెబోయిన ఉదయశ్రీ రఘువీర్ మృతురాలు కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి 50 కేజీల బియ్యాన్ని విరాళంగా అందచేశారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల పద్మప్రభాకర్‌రెడ్డి, వనుపులేటి వినయవర్ధన్, నాయకులు వీరగోవింద్, లక్ష్మీనారాయణగౌడ్, నర్సింహరావు, గోవింద్, గురువయ్య, చెన్నయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌కు చెందిన బాధిత యువతిని తన దేశానికి చేర్చిన కోదాడ పోలీసులు

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



గత మార్చి నెలలో కోదాడ పట్టణంలోని బంజరు కాలనీలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు పట్టణ పోలీసులు వ్యభిచార గృహంపై దాడి చేసి వ్యభిచార గృహం నిర్వహిస్తున్న ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు మరియు ఒక విటుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. అట్టి వ్యభిచార గృహం నుంచి రక్షింపబడిన బాధిత యువతి యొక్క వివరాలు తెలుసుకోగా ఆమె బంగ్లాదేశ్ దేశస్తురాలని తెలిసింది. సదరు బాధిత యువతిని కోర్టు వారి ఆదేశాల ప్రకారం ప్రజ్వల హోం హైదరాబాద్ నందు రక్షణ నిమిత్తం ఉంచారు. బాధిత యువతి తన స్వదేశానికి వెళతానని కోరిక మేరకు ప్రజ్వల హోం అధికారులు మరియు కోదాడ పోలీసులు ఉమ్మడి కార్యాచరణతో బంగ్లాదేశ్ అధికారులను సంప్రదించి తగు ఏర్పాట్లు చేసి గురువారం కోదాడ పట్టణ ఇన్స్‌పెక్టర్ టి. రాము, ప్రజ్వల హోం సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.డి. సిరాజ్ ఆధ్వర్యంలో బాధిత యువతిని ఇండియా బంగ్లాదేశ్ సరిహద్దు వద్ద బంగ్లాదేశ దేశ అధికారులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.

## టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



స్థానిక కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థినులకు టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నాయి. ఈ శిక్షణా తర గతులలో విద్యార్థులకు ఆప్టిట్యూడ్ రీజనింగ్ అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు శిక్షణ నిపుణుడు భాస్కర్ తెలిపారు. ఈ శిక్షణ వల్ల విద్యార్థులు పలు కంపెనీలలో ఉద్యోగాలు సాధిస్తారని ఆయన తెలిపారు. విద్యార్థినులు, విద్యార్థులు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ అకాడమిక్ అడ్వైజర్ నాగార్జునరావు విద్యార్థులకు సూచించారు.

# బతుకమ్మ వేడుకలు

నడిగూడెం, అక్టోబర్ 12 ప్రభాతవార్త



స్థానిక శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో గురువారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఒక్కొక్క పువ్వుతో బతుకమ్మలను పేర్చి సాంప్రదాయబద్ధంగా ఆడుతూ కోలాటం వేస్తూ పాటలు పాడారు. కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రిన్సిపాల్ సులోచన మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన బతుకమ్మ బోనాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. వందకు పైగా బతుకమ్మలను పేర్చి ఆడారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## వసతుల పరిశీలనకు కమిటీలు

నడిగూడెం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో అనేక వసతులు పరిశీలనకు జిల్లా అధికారులు కమిటీలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సమయంలో సౌకర్యాలు ఉండాలనే ఉద్దేశంతో పరిశీలనలో భాగంగా కమిటీలను నియమించారు. జిల్లాలోని ఒక్కొక్క నియోజకవర్గంలో నాలుగు టీంలను కమిటీలుగా ఏర్పాటు చేశారు. పలుశాఖల అధికారులకు కమిటీల్లో ప్రాధాన్యత కల్పించారు. పోలింగ్‌కేంద్రాల వసతులను పరిశీలించి నివేదికలను కమిటీ సభ్యులు కలెక్టర్‌కు అందచేయాల్సి ఉంటుంది. అదే విధంగా బ్యాంక్‌లావాదేవీల వివరాలను కూడా అందచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బ్యాంక్‌ల్లో రూ.5 లక్షల కంటే ఎక్కువగా లావాదేవీలు జరిగితే వివరాలను సేకరించాలన్నారు. నెట్ బ్యాంకింగ్ లావాదేవీలపై కూడా నిఘా ఉంచుతున్నారు. రు.5 లక్షలు విత్ డ్రా చేస్తే వివరాలను సేకరించాలి. పరిశీలకులు నివేదికలను ఎప్పటికప్పుడు అందచేయాలి. రూ.50 లక్షలు దొరికితే ఎలాంటి ఆధారాలు చూపకపోతే వెంటనే సీజ్ చేస్తున్నారు. డబ్బులు, మద్యం సరఫరా గృహోపకరణ పరికరాల గోదాములపై నిఘా పెంచారు. జిల్లాలో అధికారయంత్రాంగం ఎన్నికల కోడ్ కూయడంతో గట్టి నిఘా ఉంచారు.

# కెసిఆర్ ఆదేశాలతో పోటీ చేస్తున్న

**- ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపితే నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా**

**- చెక్కపల్లి ఆత్మీయ సమ్మేళనంలో చల్మెడ**





వేములవాడ, ప్రభాతవార్త.

కెసిఆర్ ఆదేశాలతో వేములవాడ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపిస్తే వేములవాడ నియోజక వర్గాన్ని తెలటంగాణకే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహ రావు అన్నారు. మాయ మాటలు చెబుతూ ప్రజల్లోకి వస్తున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మి మోసపోవద్దని, వాళ్లను నమ్మి ఓట్లేస్తే గోసపడటం గ్యారెంటీ అని అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ రూరల్ మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనం పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి అధ్యక్షతన చెక్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ నర్సింహ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ సంక్షేమ ఫలాలు అందాలంటే మరొక్క మారు బిఆర్ఎస్ పార్టీకే అధికారం ఇవ్వాల్సిన అవసరం ఉందని, ప్రతీ ఒక్కరూ ఆలోచించి ఓటు వేసి, ఐదేండ్ల పాటు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం లక్ష్మీ నర్సింహ రావు మాట్లాడుతూ ఎలాంటి లక్ష్యం, ఆశయం లేకుండా కేవలం ఆశతో ముందుకు వస్తున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మి మోసపోవద్దని, ఒక్కసారి మోసపోతే ఐదేండ్లు గోసపడతామని అన్నారు. ఎలాంటి గ్యారెంటీ లేని పార్టీ కాంగ్రెస్ అని, మోసపూరిత వాగ్ధానాలతో, అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, గత 60 ఏళ్లలో చేయని పనులు ఇప్పుడు ఎలా చేస్తారని ప్రశ్నించారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో ఇప్పటికే వేములవాడ నియోజక వర్గం సస్యశ్యామలంగా మారిందని, ఈనాడు సాగునీరు, తాగునీరు ఎలాంటి ఇబ్బంది లేదని, సిఎం కెసిఆర్‌ను మూడవ సారి ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది బంగారు తెలంగాణాగా మారుతుందని, వేములవాడ నియోజక వర్గ ప్రజలకు సేవ చేయాలని, నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ఆశయంతో ముందుకు వస్తున్నానని, ఒక్కసారి అవకాశం ఇస్తే మూడేళ్లలో వేములవాడ రూరల్ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు గ్రామానికి చేరుకున్న చల్మెడ ముందుగా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అక్కడి నుంచి మహిళా సోదరీమణులు పూల వర్షం కురిపిస్తుండగా, డప్పు చప్పుళ్లు, జై తెలంగాణ నినాదాల మధ్య స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి చల్మెడ పాదయాత్రగా వెళ్లి సమావేశ స్థలానికి చేరుకున్నారు.

**బిఆర్ఎస్ పార్టీలో చేరికలు...**

వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు బిజెపి, బిఎస్పీ, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, వృద్ధులు సుమారు 150మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి జడ్పి చైర్ పర్సన్ అరుణ, ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ నర్సింహ రావులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పి మాజీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, ఎంపిపి బండ మల్లేశం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాల్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తిరుపతి, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ గడ్డం హనుమాండ్లుతోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎఎంసి డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. మాస శివరాత్రి సందర్భంగా ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు గావించారు. సాయంత్రం కల్యాణ మండపంలో స్థానాచార్యులు అప్పల బీమా శంకర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు వైభవంగా మహాలింగార్చన నిర్వహించారు. లింగార్చనలో భక్తులు పట్టణ ప్రజలు పాల్గొని తరించారు.

## ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీల నిర్వహణపై సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీల నిర్వహణపై సమావేశం జరిగింది. దేశ వ్యాప్తంగా బొగ్గు గనులు, లోహ గనులకు సంబంధించిన రెస్క్యూ జట్లకు జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రతిష్టాత్మక పోటీలకు సింగరేణి కాలరీస్ మరోమారు అతిథ్యం ఇవ్వనుంది. ఈ పోటీల నిర్వహణకు సంబంధించిన గురువారం యైటింక్లయిన్‌కాలనీలోని ఎన్‌సిఓఎ క్లబ్‌లో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ భూషణ్ ప్రసాద్ సింగ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డిఎంఆర్ఎస్ ధన్బాద్ శ్యాం మిశ్రా, డిఎంఎస్ రీజియన్ 1 హైదరాబాద్ ఉమేష్ ఎం సావర్కర్, డిఎంఎస్ హెచ్ఆర్ 2 ఎన్.నాగేశ్వర్ రావు, డిఎంఎస్ మెకానికల్ బైసరే, డిఎంఎస్ ఓహెచ్ డాక్టర్ జార్జ్ జాన్, డిడిఎంఎస్ హెచ్ఆర్ 3 జానేశ్వర్, డిడిఎంఎస్ హెచ్ఆర్ 2 వెంకన్న బానోతు, డిడిఎంఎస్ నెల్లూర్ కె.అప్పల నాయుడు, డిడిఎంఎస్ మెకానికల్ దిలీప్ కుమార్, డిడిఎంఎస్ ఎలక్ట్రికల్ గౌరవ్ లడ్డా, డిడిఎంఎస్ హెచ్ఆర్ 1 సనత్ కుమార్, డిడిఎంఎస్ హెచ్ఆర్ 2 ప్రేమ్‌కుమార్, డిడిఎంఎస్ హెచ్ఆర్ 1 కమలేశ్‌కుమార్ వర్మ పాల్గొన్నారు. 18 కంపెనీలకు చెందిన 28 టీములు పాల్గొంటాయని, ఈనాటి సమావేశానికి 15 కంపెనీల ప్రతినిధులు పాల్గొని, వారి వారి సందేహాలను, సూచనలను వివరించారు. ఈ సమావేశంలో జిఎం సేఫ్టీ జి.గురవయ్య, ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, జిఎం రెస్కూ బ్ర ఎస్.వెంకటేశ్వర్లు, జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్.సాంబయ్య, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, వకీలుపల్లి గని ప్రాజెక్ట అధికారి శ్రీనివాస్ రెడ్డి, మైన్స్ రెస్క్యూ స్టేషన్ సూపరింటెండెంట్ మాధవ రావు, దేశ వ్యాప్తంగా రెస్క్యూ పోటీలలో పాల్గొనే సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చందుర్తి మండలంలో చెన్నమనేని సుడిగాలి పర్యటన

**- బాధిత కుటుంబాలకు పరామర్శ**

చందుర్తి, ప్రభాతవార్త.



బిజెపి నాయకులు, ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ అధినేత డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు చందుర్తి మండలంలో గురువారం సుడిగాలి పర్యటన చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు వికాస్ రావు ఇప్పటికే తన కార్యచరణను రూపొందించారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబుకు గుండె శస్త్ర చికిత్స జరుగగా, ఆయనను పరామర్శించారు. కిష్టంపేట గ్రామంలో ఇటీవల చేతిని కొల్పోయిన ఉగిలే జలంధర్‌ను, ఉప సర్పంచ్ శ్రీనివాస్ తల్లి మరణించగా ఓదార్చారు. చందుర్తిలో ఇటీవల మరణించిన దినాకర్ కుటుంబాన్ని, తిప్పని మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. మల్యాలలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బిజెపి నాయకులు పత్తిపాక శ్రీనివాస్‌ను పరామర్శించారు. అనారోగ్యంతో ఉన్న జక్కని రాజేశం, తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన రామిడి మోహన్ కుటుంబాన్ని, నాగేపల్లి చంద్రయ్య కుటుంబాన్ని, ఆసిరెడ్డిపల్లె గ్రామంలో అనారోగ్యంతో ఉన్న బొజ్జ పెంటయ్యను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మార్త స్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు రాకేష్, ప్రధాన కార్యదర్శులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు. వికాస్ రావు మండలంలో కాన్వాయ్‌తో పర్యటన చేయడం ప్రాధాన్తయ సంతరించుకుంది.

## చందుర్తి మండలంలో ముందస్తుగా బతుకమ్మ సంబురాలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి లింగంపేట గ్రామంలో మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ మాట్లాడుతూ మన తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలు, బతుకమ్మకు వాడే వివిధ రకాలైన పువ్వుల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు బతుకమ్మ ఆడుతూ, పాడుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగుల రేణుక, కముటం స్వప్న, మెంగళి కవిత, బీరెల్లి రస్మిత, కర్లభవానీ, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే చందుర్తి ప్రాథమిక పాఠశాలలో, లింగంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో, బండపల్లి ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ, అమృతలాల్, ఉషారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 17వ డివిజన్‌లో గడప గడపకు కాంగ్రెస్ గ్యారంటీ కార్డుల పంపిణీ

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని 17వ డివిజన్‌లో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు గ్యారంటీ కార్డులపంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిమాట్లాడుతూ.. ప్రతి గడపకు గ్యారంటీ కార్డు చేరడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు వంట గ్యాస్ ధరలతో కుటుంబాలపై అధిక భారం పడుతుందుని, కాంగ్రెస్ గ్యారంటీ పథకకాల వల్ల భారం తగ్గుతుందని మహిళలు అంటున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బోనాల శ్రీనివాస్, ఎస్ఏ మోసిన్, డివిజన్ బాధ్యులు ఊరడి లత, చర్ల పద్మ, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, షబానా మహమ్మద్, ముల్కల కవిత, మెతుకు కాంతయ్య, పొరండ్ల రమేష్, కుర్ర పోచయ్య, ముక్క భాస్కర్, చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థరైటిస్‌ను మన జీవన శైలిద్వారా కూడా నియంత్రించవచ్చు

**....ఎంవిఎస్ ట్రస్ట్ సేవలు అభినందనీయం**

**...ఆర్థో సర్జన్ డాక్టర్ అరుణ్ కుమార్‌రెడ్డి**

*నల్లగొండటౌన్ ,12అక్టోబర్,ప్రభాతవార్త:*

ఆర్థరైటిస్‌ఉన్నవారు జీవన శైలిద్వారా కూడా నియంత్రించవచ్చు అని ఆర్థో సర్జన్ డాక్టర్ మల్లు అరుణ్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండలో ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం సందర్భంగా ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఐఎంఎ నల్లగొండ శాఖ సహకారంతో సత్యావతి మల్టీ స్పెషాలిటీ వైద్యశాలలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లు అరుణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కీళ్ల వాపు ,మోకాళ్ల నొప్పులు, జాయింట్ పెయిన్ మన జీవన శైలి, మంచి ఆహార అలవాట్లతో నియంత్రించవచ్చని, మందులు తాత్కాలిక ఉపశమనాన్నికలిగిస్తాయని, ఇవి ఎక్కువ రోజుల వాడకూడదన్నారు. ప్రతి రోజు, నడక, సైక్లింగ్ ,స్విమ్మింగ్ తో ఉపయోగం ఉంటుందని అన్నారు. కీళ్లవాతాన్ని ప్రారంభంలో గుర్తించి నట్లయితే మందులతో నయం అవుతుందని తెలిపారు. మోకాళ్ల చిప్ప శస్త్ర చికిత్స చేయించుకున్న వారు



3,4వారాలలో తమ పనులు చేసుకోవచ్చని ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దన్నారు. ఈ సందర్భంగా ఎంవిఎన్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పి. నర్సి రెడ్డి మాట్లాడుతూ ఉచిత ఆరోగ్య శిభిరంలో 100మందికి పైగా ఎక్స్ రే, బిఎండి తదితర వైద్యపరీక్షలు నిర్వహించి తగిన సలహాలు ,సూచనలు అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రతి నెల మూడవ ఆదివారం షుగర్ ,బిపి పక్షవాతం, మూర్ఛ రోగులకు డాక్టర్ గోపాలం శివన్నారయణ పర్యవేక్షణలో గత 8 సంవత్సరాలుగా మందులు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 5న మల్లు వెంకట నర్సింహారెడ్డి వర్థంతి సందర్భంగా రెగ్యులర్‌గా డాక్టర్ అరుణ్ కుమార్‌రెడ్డి ఉచితంగా మోకాళ్ల చిప్ప మార్పిడి శస్త్ర చికిత్స చేయడాన్ని అభినందించారు. అదేవిదంగా హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లు రాంమనోహర్ సూరేపల్లి, చైతన్యలను అభినందించారు. సంస్థ సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్ చైతన్య, ఆసుపత్రి సిబ్బంది, బ్రహ్మాజి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ వార్త

## గుర్రంపోడ్ మండల ప్రజలకి పోలీస్ వారి హెచ్చరిక

*గుర్రంపోడ్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*



2023 సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సోషల్ మీడియా, వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ గ్రూపులో వివిధపార్టీలకు చెందిన వ్యక్తుల గురించి గాని పార్టీల గురించి గాని రెచ్చగొట్టే విధంగా కించపరిచే విధంగా, అవమానపరిచే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని గ్రూప్ అడ్మిన్‌లు అందరూ మీ మీ గ్రూపులలోని సభ్యుల గురించి తెలుసుకొని అట్టి గ్రూపులో వ్యక్తులు రెచ్చగొట్టే పోస్టులు పెడితే అట్టివ్యక్తిపై మరియు గ్రూప్ అడ్మిన్‌పై కేసులు నమోదు చేయబడుతాయని ఎస్సై. బి. శివప్రసాద్ తెలిపారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

*చందంపేట ,12అక్టోబర్,ప్రభాతవార్త:*



మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు ,ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తెల్దేవరపల్లి , నేరేడుగొమ్మ, కంబాలపల్లి, రేకులగడ్డ , కాచరాజుపల్లి, చందంపేట లోగల వివిధ ఆశ్రమ పాఠశాలల్లో ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను సంస్కృతి సంప్రదాయాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణమూర్తి ,లింగయ్య, విజయరాణి, జయమ్మ, కవిత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

*చిట్యాల, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*



మున్సిపల్‌లోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో గురువారం రోజున బతుకమ్మ సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంఆ జరుపుకున్నారు. నేటి నుండి దసరా సెలవులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో చివరి పని దినం రోజున బతుకమ్మ వేడుకను అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. బతుకమ్మ విశిష్టత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్, ప్రిన్సిపల్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయులు ఆనంద్‌కుమార్, పెద్ది పద్మ, శమీ మున్నీసాబేగం, యాకారి యాదయ్య, బి. కన్నయ్య, ఎస్. జ్యోతి, ధనలక్ష్మి, రమాదేవి, సుధారాణి, మౌనిక, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## బూర్గు మల్లయ్య మృతి బాధాకరం

**-ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**

*చింతపల్లి, ప్రభాతవార్త :*



చింతపల్లి మండం నెల్వాలపల్లి గ్రామానికి చెందిన బూర్గు పెద్ద మల్లయ్య మృతి బాధాకరం అని బిఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అమెరికా పర్యటనలో ఉన్న మల్లయ్య 9వ తేదీన అకాల మరణం చెందారు. ఆయన మృతి బిఆర్‌ఎస్ పార్టీకి కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు యాసాని రాజవర్ధన్ రెడ్డి, మోహన్ నాయక్, సిమర్ల కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సేవాధళ్ జిల్లా అధ్యక్షుడిగా కోమటిరెడ్డి శేఖర్‌రెడ్డి

*నల్లగొండటౌన్,12అక్టోబర్,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ జాతీయ సేవాధళ్ యంగ్ బ్రిగేడ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా కోమటిరెడ్డి శేఖర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు తేళ్ల శ్రవణ్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ సేవాధళ్ అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పని చేస్తానని పేర్కొన్నారు. త్వరలో జాతీయ కాంగ్రెస్ పార్టీ సేవాధళ్ యంగ్ బ్రిగేడ్ నల్లగొండ జిల్లా పూర్తి కార్యవర్గాన్ని , మండల కమిటీలను వేయడం జరుగుతుందన్నారు. తన నియామకానికి కృషి చేసిన జాతీయ అధ్యక్షులు తేళ్ల శ్రవణ్‌కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసాల నాగిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మైనార్టీ జూనియర్ కళాశాల విద్యార్థుల ఎంపిక

*గుర్రంపోడ్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*



సంగారెడ్డి జిల్లాలో 16,17,18,19వ తేదిలలో జరగబోయే అండర్ 19 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల తెలంగాణ మైనార్టీ జూనియర్ కళాశాల అనుముల బాయ్స్ 1 విద్యార్థులు పి. సాయి, మనోజ్. పి, నితిన్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారుక్ తెలిపారు. ఎంపికైనటువంటి విద్యార్థులు మరియు పిఈటి షేక్‌జావిద్‌ను ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారుక్ అభినందించి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మా కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులుఎంపిక కావడం చాలా సంతోషకరం అనిఅన్నారు. వారు రాష్ట్రస్థాయిలో పాల్గొని మంచి ప్రతిభను కనబరిచి మా కళాశాలకు, జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని మరియు జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావాలని కోరారు. వారితోపాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అంగన్వాడీలలో అన్నప్రాసన్న వేడుకలు

*చింతపల్లి, ప్రభాతవార్త :*



చింతపల్లి మండల కుర్మేడు అంగన్వాడీ 1,2 సెంటర్‌లలో సూపర్వైజర్ సుగుణ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన్న వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, దర్రేషహీవార్, అంగన్వాడీ ఆయాలు, స్వరూప, మణెమ్మ, తల్లులు పిల్లలు పాల్గొన్నారు. అదేవిధంగా హోమంతలపల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పద్మావతి అన్నప్రాసన వేడుకలు నిర్వహించారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని కురుమర్తి గ్రామానికి చెందిన 100 కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్‌తోనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని, బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులపై పెద్దఎత్తున పార్టీలో చేరుతు న్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో ఉట్కూరి మహేష్, ఇంద్రకంటి రమేష్, ఇంద్ర కంటి శేకర్, కోనేపల్లి శంభయ్య, గడగోజు నర్సింహచారి, ఇంద్రకంటి వీర వెంక టయ్య, చేనగాని అర్వపల్లి, చెనగాని యాదయ్య,గాదరి పిచ్చయ్య,గాదరి ముత్తయ్య,ధార రమేష్ తదితరులున్నరు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గుర్రం



సైదులు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, ఉపసర్పంచి మనెమ్మ వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు పొడిశేటి సైదులు, ఉపాధ్యక్షులు అనంతుల లింగయ్య, గండమల్ల అంతయ్య, వంగూరి రాజు, దోనాల కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ముఖ్యకార్యకర్తల సమావేశం

పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి


నార్కట్‌పల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని నక్కలపల్లి ఆవాస గ్రామం పెద్దబావిగూడెం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్యకారకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయిన నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి రాబోవు ఎన్నికల నేపధ్యంలో చేపట్టవలసిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యల గెలుపుతోనే మళ్ళ మన ప్రాంత అభివృద్ధి ముందుకు సాగుతుందని వారి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈద మాధవి నర్సింహ్మా, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీపతి సైదులు, మాజీ ఎంపిటిసి చినేటి సత్తయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు విష్ణు, మండల ప్రచార కార్యదర్శి భాషపాక రవికుమార్, నాయకులు వరికుప్పల వెంకన్న, గద్దపాటి సైదులు, డెంకల సత్తయ్య, కరుణాకర్ రెడ్డి, వరికుప్పల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

చండూరు,12అక్టోబర్,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీ పరిధిలోగల గాంధీజి ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు , గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధించే పెద్ద పండుగని, తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి నాగరికత,సాంప్రదాయాలు ఉట్టిపడేలా జరుపుకునే పూల పండుగ బతుకమ్మఅని ,ప్రపంచ దేశాలలో ఉన్న తెలుగువారందరూ జరుపుకునే పూల పండుగే బతుకమ్మ అన్నారు. రకరకాల పువ్వులు గానుగ , తంగేడు, బంతి చామంతి, జిల్లేడు తదితర ప్రకృతి సిద్దమైన పూలతో మహిళలు బతుకమ్మను పేర్చి పసుపు కుంకుమ లతో భక్తి శ్రద్దలతో పూజించి బతుకమ్మ పండుగను జరుపు కుంటారన్నారు. ఈ పూల పండుగ ఎంగిలి పూవుతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో రకరాల పూలతో పేర్చిన బతుకమ్మలను పెట్టి విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు ,నృత్యాలతో బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజి విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సి పాల్ చెరిపెల్లి రామయనయ, ఎన్ఎస్ మూర్తి, కట్టెకోల వెంకటరావు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమితోనే బిజెపిని అరికట్టగలము

నార్కట్‌పల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మళ్ళీ అధికారంలోకి రాకుండా నిలువరించడానికి ఇండియా కూటమితో వామపక్షాలు రాబోయే ఎన్నికల్లో ముందుకు సాగాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. గురువారం మండల కార్యదర్శి చెరుకుపెద్దులు నివాసంలో ఏర్పాటు చేర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ కార్యదర్శి గాలి నర్సింహ్మా, మహిళా సంఘం నాయకురాలు జాల యాదమ్మ, మండల వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, సిఐటియు నాయకులు చింతపల్లి బయ్యన్న, గీత కార్మిక నాయకులు కొప్పు శ్రవణ్, నన్నే సాహబ్, మంద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం

.... సమావేశంలో నిరసన తెలిపిన ఎంపిటిసిలు

చండూరు,12అక్టోబర్,ప్రభాతవార్త:



చండూరు సర్వసభ్య సమావేశం ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. సమావేశ ప్రారంభానికి ముందు ఎంపిటిసి సభ్యులు మాకు విలువ ఇవ్వని ఈ ఎంపిపి మాకు వద్దు అంటూ నిరసన వ్యక్తం చేస్తూ ఎంపిటిసి సభ్యులు వాక్అవుట్ చేశారు. ఎంపిటిసి గొరిగె సత్తయ్య మాట్లాడుతూ మా ప్రాంతాలలో పనులు చేయడానికి వెళితే సంతకాలు చేయకుండా ఎంపిపి నోటిఫికేషన్ పేరుతో కాలయాపన చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిటిసిలు అవిశ్వాసం పెడితే కోర్టు ద్వారా ఎంపిపిగా కొనసాగుతున్నారని , తక్షణమే పదవినుండి వైదొలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు పల్లె వెంకన్న , అవ్వరు గీత, కావలి మంగమ్మ, నాతాళ వనజ, బాస్కర్ ,చేపూరి యాదయ్య, పెండోట వెంకటమ్మ,తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ వార్త

## ఉరివేసుకుని ఆర్టీసీ డ్రైవర్ బలవన్మరణం

చిట్యాలరూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త



ఉరివేసుకుని ఆర్టీసీ డ్రైవర్ బలవన్మరణానికి పాల్పడిన ఘటన చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామశివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మగూడెంకు చెందిన ఏళ్ల బయ్యన్న (56) హైదరాబాద్‌లోని మిధాని ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్నారు. గత 8నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అతని కాలు విరగడంతో చికిత్స పొందుతూ ఇంటి వద్దనే ఉంటున్నారు. కాలు విరిగి విధులకు వెళ్లలేకపోవడం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ జీవితంపై విరక్తి కలుగుతుందని భార్య కలమ్మతో చెబుతూ బాధపడేవాడు. ఇదే క్రమంలో బుధవారం లారీ ఆఫీస్‌కు వెళ్లి వస్తానని భార్యతో చెప్పి వెళ్లి అర్ధరాత్రి అయినా తిరిగి ఇంటికి రాలేదు. గురువారం ఉదయం అక్కడకు వెళ్లి చూడగా లారీ ఆఫీస్ వెనుక ఉన్న వేపచెట్టుకు ఉరివేసుకుని చనిపోయి ఉన్నారు. భార్య కలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## పలు సంఘాల నాయకుల మద్దతు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



తమ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధిని చేసి చూపించిన నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను మరోసారి గెలిపించుకుంటామని నార్కట్‌పల్లి మండలం యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన దండు వారి కుటుంబ సభ్యులు, నకిరేకల్ పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు, రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన మహిళలు గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు తమ న ంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి, అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయనను గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.

## బెల్టు షాపులపై దాడి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో గల బెల్టు షాపులపై దాడి చేసి రెండు దుకాణాలలో 10 లీటర్ల మద్యంను పట్టుకుని సీజ్ చేసినట్లు స్థానిక ఎస్సై సైదాబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడా కూడా బెల్టు షాపులను నిర్వహించినట్లు సమాచారం వచ్చిన చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు

# తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుంటా

### నిరంతరం అందుబాటులో ఉంటా
### రాజకీయాల్లోకి వచ్చిందే ప్రజాసేవ చేయడానికి
### మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట, అక్టోబరు12 ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకోవడానికే కాంగ్రేస్ పార్టీలో చేరానని, ఒక్కసారి మాట ఇస్తే తప్పబోనని నకిరెకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని జె.పి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ం ఏర్పాటు చేసిన పార్టీ కాంగ్రేసేనని, మీకు తోడుగా ఉండాలని యం.పి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనను పార్టీలోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. నిరంతరం పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రేస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధమయ్యారని తెలిపారు.

పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వలు ఇంతవరకు పూర్తవడంలేదని, అభివృద్ధి కోసమే పార్టీ మారిన వ్యక్తి ఆయన సొంత అభివృద్ధి మాత్రమే అయింది తప్ప నియోజవర్గంలో అభివృద్ధి జరిగింది శూన్యమన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిందే ప్రజాసేవ చేయడానికేనని, రాబోయే ఎన్నికల్లో సోయియాగాంధీ చెప్పిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించనున్నట్లు, నకిరెకల్ గడ్డపై కాంగ్రేస్ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిది మేడి రవిచంద్ర, నాయకులు తాటిపాముల శేఖర్‌గౌడ్, పున్న రమేష్, జినుకల ప్రభాకర్, గంగుల రాజిరెడ్డి, గాదె శోభరాణి, గోదాసు పృధ్వీరాజ్, మిర్యాల మల్లేశం, ఎం.డి జమీరుద్దీన్, గర్దాసు సురేష్, పి.మల్లారెడ్డి, ఆకవరపు మదుబాబు, పూస బాలనర్సింహ, పున్న నరసింహ, దేవిరెడ్డి సావిత్రమ్మ, సింగనబోయిన జంగయ్య, అప్పం రామేశ్వర్, జాన్‌రెడ్డి, సంగిశెట్టి సుదర్శన్, గంప రాంచంద్రారెడ్డి, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, గోపగోని సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అధిష్టానం ఢిల్లీలోని పెద్దలు

### -బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం తెలంగాణ గల్లిలోని ప్రజలు
### -బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్రి అనిల్‌కుమార్
### -రైతు బంధు జిల్లా సమితి సభ్యురాలు దబ్బేటి శైలజ

**మోత్కూర్ ప్రభాతవార్త :** బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఏం కావాలన్నా ఏం చేయాలన్న వారి అధిష్టానం అయిన ఢిల్లీలో పెద్దలను అడిగి నిర్ణయాలు తీసుకోవాలసి వస్తదని రేపు కూడా ఏ నిర్ణయాలు తీసుకోవాలన్న, ఎలాంటి పథకాలను అమలు చేయాలన్న ముఖ్యమంత్రి పదవితో సహా ఢిల్లీ పెద్దల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి వస్తదని, ప్రతి పదవి సీల్డ్ కవర్‌లో ఢిల్లీ నుండి రావలసిందే అని, వారి అడుగులకు మడుగులు వత్తే వారికి, వారి అనుయాయులకు పదవులు వస్తాయ్ తప్ప తెలంగాణకు ఏదైనా చేదాం అనుకునే నాయకులకు పదవులు రావు అని విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి అనిల్‌కుమార్, రైతు బంధు జిల్లా సమితి సభ్యురాలు దబ్బేటి శైలజలు అన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ .. మన తిండి మనం తినలేమని, మన నీళ్ల మనం తాగలేమని, మన పరిపాలన మనం చేసుకోలేమని, ప్రతి చిన్న విషయం ఢిల్లీపై ఆధారపడవలసి వస్తదని అన్నారు. అదే మన స్థానిక పార్టీ అయిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల శ్రేయస్సును కోరు పార్టీ అని, దీనికి తెలంగాణ ప్రజలే అధిష్టానం అని, ప్రజల అభీష్టానుసారమే పాలన జరుగుతుంది తప్ప ఎవరి మాట వినాల్సిన అవసరం లేదని, కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడే వ్యక్తులు ఉన్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్నా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలన్నా బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉండాలని, ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలని కోరారు. ఈ సమావేశంలో బయ్యని పిచ్చయ్య, బోడ శ్రీను, బయ్యని రాజు, కందుల విక్రాంత్, కంచర్ల క్రాంతి, కట్ట ఇంద్ర జ్యోతి, నల్ల ప్రభాకర్, డాక్టర్ రఘువర్ధన్, కల్వల కిషన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చిరుమర్తి గెలుపునకు కృషి చేయాలి



**చిట్యాల రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** రానున్న శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ ఎమ్మెల్యేగా మరోసారి చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆపార్టీ పలువురు నాయకులు పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి, నేరడ, ఉరుమడ్ల, చిన్నకాపర్తి, బోయగుబ్బ గ్రామాలలో ఎమ్మెల్యే చిరుమర్తి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ పోలింగ్ బూత్ కమిటీలను గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను బూత్ స్థాయిలో ప్రతి ఇంటికి తెలియజేయాలని సూచించారు. బిఆర్ఎస్ నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థి చిరుమర్తి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాలలో ఆపార్టీ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ పెద్దబోయిన సత్తయ్య యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం, నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, సుంకరి యాదగిరి గౌడ్, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మర్ల రాంరెడ్డి, ఉప్పరబోయిన స్వామి, ఉపసర్పంచ్ లు బాతరాజు రవీందర్, ఉయ్యాల లింగయ్య,తుమ్మల నాగరాజు రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేడి రాజు, రూపని చంద్రయ్య, యాకారి నరేందర్, చెన్నోజు విష్ణుమూర్తి, నర్రా శ్రీకాంత్ రెడ్డి, తిరుగుడు సన్యాసిరావు,ఉయ్యాల నాగరాజుగౌడ్, పెర్క సైదులు, రేగులగడ్డ స్వామి, పర్నె నరేందర్ రెడ్డి, వలిగొండ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.


# కొండమడుగు పోలీస్ చెక్‌పోస్టును సందర్శించిన అదనపు డిసిపి



**బీబీనగర్,ప్రభాతవార్త :** బీబీనగర్ మండలం కొండమడుగు మెట్టు వద్ద హైద్రాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును గురువారం యాదాద్రి భువనగిరి జోన్ అదనపు డిసిపి రవికుమార్ ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా పలు వాహనాలను ఆయన తనిఖీ చేసి పోలీసులు చేపడుతున్న తనిఖీల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

# 30 పడకల ఆసుపత్రిలో వసతులు కరువు



**మర్రిగూడ, 12అక్టోబర్, ప్రభాతవార్త:** మర్రిగూడ 30పడకల ఆసుపత్రిలో రోగులకు కనీస అవసరాలు కరువయ్యాయి. అంగట్లో అన్ని ఉన్నా అల్లుడినోట్లో శని ఉన్నట్లుగా ఉంది ఇక్కడి ఆసుపత్రి పరిస్థితి. అన్ని రంగు హంగు, విభాగాల గదుల నిర్మాణాలతో 13 మంది వైద్యులు ఉన్నారు. అయితే అత్యవసర వైద్యం చేయడానికి సాంకేతిక మిషన్లు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజు ఉదయం 200మందికి పైగా బయటి రోగులు ఆసుపత్రికి వస్తున్నప్పటికీ పరీక్షలు నిర్వహించడానికి మిషన్లు లేవు. గతంలో ఇక్కడ ఉన్న అల్ట్రాసౌండ్ మిషన్‌ను దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గత 15 రోజుల క్రితం జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తెప్పించాలని సంబంది అధికారులను ఆదేశించినట్లు సమాచారం. కాగా కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మర్రిగూడ 30పడకల నుండి మరో 50పడకలకు పెంచాలని, తక్షణమే ఎక్స్‌రే, రక్త పరీక్షలు అందుబాటులోకి వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

# ఆర్టీసి బస్సుల తనిఖీ-నగదు పట్టివేత

**చిట్యాల, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** చిట్యాల ఎస్ఐ తన సిబ్బందితో కలిసి ఎన్నికల నియమావళి సందర్భముగా గురువారం జాతీయరహదారిపై విజయవాడ నుంచి హైద్రాబాద్‌కు వెళ్తున్న టిఆర్ఆర్‌టిసి బస్సులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా టిఎస్ 10 యుడి 0779 నెంబర్ గల బస్సు చిట్యాల రైల్వే స్టేషన్ క్రాస్ రోడ్డు వద్దకు బస్ చేరుకోగానే చిట్యాల పోలీస్ వారు బస్ ఎక్కి ఎలెక్షన్ కోడ్ లో భాగంగా తనిఖీ చేస్తుండగా ఎలాంటి ఆధారాలు లేకుండా బ్యాగులో ఎక్కువ మొత్తంలో రూ.1.53 లక్షలను పెట్టుకొని బస్సులో వెల్లుతుండగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లాకు చెందిన బద్దుల నర్సింహనాయుడు అనే డిగ్రీ విద్యార్థిని నుంచి ఈ సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చెప్పారు.



## ఘనంగా బతుకమ్మ వేడుకలు

*చిట్యాల, అక్టోబర్ 12 ప్రభాతవార్త*



మున్సిపల్‌లోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలను విద్యార్థులు,ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు.నేటి నుండి దసరా సెలవులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో చివరి పని దినంరోజున బతుకమ్మ వేడుకను అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు.బతుకమ్మ విశిష్టత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ సందర్భంగా వివరించారు. ఈకార్యక్రమంలో కరెస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్, ప్రిన్సిపల్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయులు ఆనందకుమార్, పెద్ది పద్మ, శమీ మున్నీసా బేగం,యాకారి యాదయ్య, బి.కన్నయ్య,ఎస్.జ్యోతి, ధనలక్ష్మి,రమాదేవి, సుధారాణి, మౌనిక, ప్రసన్న తదితరులు ఉన్నారు.

## కెజిబివీలో బతుకమ్మ వేడుకలు

*మర్రిగూడ,12అక్టోబర్,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉపాద్యాయులు, సిబ్బంది, విద్యార్థినిలు రంగురంగులపూలతో పేర్చిన బతుకమ్మలను పాఠశాల ఆవరణలో ఉంచి ఆడిపాడారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జ్యోతి, పిఈటి కవిత, గంగాభవాని, నాగమణి,భాగ్యలక్ష్మి, సుష్మ, శారద,స్వాతి, రవీందర్,శోభ,చెన్నకేశ్వరి, హారిక, నిఖిత,మధులత, సత్తమ్మ పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైన బూర్జువా పార్టీలు - పోటు లక్ష్మయ్య

*గరిడేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త*




రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిందని, బూర్జువా పాలకవర్గాలు మరొకసారి ప్రజలను మోసగించేందుకు సిదమయ్యాయని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసీ డివిజన కార్యదర్శి పోటు లక్ష్మయ్య అన్నారు. మండలంలోని మంగాపురం గ్రామంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై గురువారం కామళ్ల నవీన్ అధ్యక్షతన జరిగిన ప్రాంతీయ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.ఎన్నికల పేరుతో బూర్జువా పార్టీలన్నీ మాటల గారడీతో మోసపూరిత వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తు న్నాయని అటువంటి పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తతో ఉండాలని కోరారు. గత హామీలు అమలుచేయటంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ మాటలకు చేతలకు పొంతనలేని విధంగా చెప్పింది ఎక్కువ చేసింది తక్కువని తెలిపారు. దళితులకు మూడెకరాల భూమి హామిని అటకెక్కించి దళితబంధు, బిసిబందు, మైనార్టీ బందు లాంటి అనేక బందుల పేరుతో ప్రజలకు మాటలతో విదు చేశారని ఆరోపించారు. ఈదోపిడి పాలకవర్గ పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకుని ఓట్ల కోసం వచ్చే నాయకులను నిలదీయాలన్నారు. ప్రజలను చైతన్యం అందించాల్సి బాధ్యత ప్రగతిశీల శకు_తులపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంటా నాగయ్య, ఉదయగిరి, వక్కవంతుల నర్సింహారావు, పారేలి నాగయ్య, వీసాల వెంకటేశ్వర్లు, గందు వెంకన్న, మేకల కనకారావు, లక్ష్మినర్సయ్య, వెంకటయ్య, దూద్యా, కామళ్ల శ్రీను, రాజు, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు..

## తనిఖీలలో ఆధారం లేకుండా స్వాధీనం చేసుకున్న నగదు,ఇతర వస్తువులపై పరిశీలనకు జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు:జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*



జిల్లాలో పోలీస్,ఎఫ్.ఎస్.టిసర్వెలెన్స్ టీమ్‌ల ద్వారా తనిఖీలలో తగిన ఆధారం లేకుండా తీసుకు వెళుతున్న స్వాధీనం చేసుకున్న 50 వేల రూ.లకు మించి నగదు,ఇతర వస్తువులపై పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ పనిచేస్తుందని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు. గురువారం జిల్లా ఎస్.పి.అపూర్వరావు,జిల్లా గ్రీవెన్స్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమావేశం జరిపి చర్చించారు. జిల్లా స్థాయిలో పోలీస్, సర్వెలేన్స్ బృందాలు స్వాధీనం చేసుకున్న నగదు,ఇతర వస్తువుల విడుదల చేసేందుకు వచ్చిన పిర్యాదులు,దరఖాస్తులను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చైర్మన్‌గా ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలిస్తుందని, ఈ కమిటీలో జిల్లా ట్రెజరీ అధికారి సభ్యులుగా, జిల్లా సహకార అధికారి కన్వీనర్‌గా కమిటీ,జిల్లా పరిషత్ కార్యాలయం లో పని చేస్తుందన్నారు .జిల్లా గ్రీవెన్స్ కమిటీ ప్రతిరోజు సమావేశం జరిపి ఆధారాలు లేకుండా పట్టుబడిన నగదు,వస్తువుల స్వాధీనంపై పరిశీలించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఎన్నికల కోడ్ ముగిసే వరకు రూ.50వేల వరకే నగదు తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుందని తెలిపారు. ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకొని వెళ్లవద్దన్నారు. ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే అట్టి మొత్తం సీజ్ చేసి, డిపాజిట్ చేయడం జరుగుతుందని,ఎన్నికలకు సంబంధం లేదనిసరైన ఆధారాలను చూపిస్తే తిరిగి ఇచ్చేస్తారని,అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు నగదును తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో నగదును తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. అధికారులకు ఆధారాలుగా, నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి, వస్తువులు, ధాన్యం విక్రయం నగదు అయితే సంబంధిత బిల్లు, భూమి విక్రయించిన సొమ్ము అయితే డాక్యుమెంట్లు, వ్యాపారం,సేవల నగదు అయితే లావాదేవీల వివరాలు చూపించాల్సి ఉంటుందన్నార. 10 లక్షలు, ఆపై కంటే ఎక్కువ నగదు స్వాధీనం పై ఇన్ కం టాక్స్ శాఖకు సమాచారం అందించాలని తెలిపారు ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు, ఆధారాలు పొంది దరఖాస్తు చేసుకోవడానికి జిల్లా పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్,జిల్లా సహకార అధికారి కిరణ్ కాంటాక్ట్ నెం.9100115650 సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈ.ప్రేమ్ కరణ్‌రెడ్డి, డి.సి.ఓ.అర్ కిరణ్‌కుమార్ ఉన్నారు

## ఎన్నికల వ్యవయ నియంత్రణకు పర్యవేక్షణ కమిటీలు






### జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి జరగనున్న సాధారణ ఎన్నికల లో రాజకీయ పార్టీలు,అభ్యర్థులు ఎన్నికల ప్రచార వ్యయంను ఎన్నికల వ్యయ నియంత్రణ పర్యవేక్షణ కమిటీ ద్వారా నమోదు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల లో ర్యాలీలు,సభలు సమావేశాల్లో వ్యయం చేసే వాహన ఖర్చులు,ఫంక్షన్ హాల్ లు,ప్లెక్సీ లు, హోర్డింగ్‌లు,బ్యానర్ ,తదితర అంశాలపై చర్చించి రేట్ ఖరారు చేశారు.అభ్యర్థులు,రాజకీయ పార్టీల ఖర్చును సంబంధిత రేట్‌ల ప్రకారం లెక్కించి వారి వ్యయంలో నమోదు చేయనున్నట్లు తెలిపారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సి.విజిల్ ఆప్ ద్వారా ఫోటో, వీడియోల ద్వారా పిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదులు పరిశీలించి 100 ని. లలో పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.ఫిర్యాదుదారు పేరు రహస్యంగా వుంచడం జరుగుతుందని తెలిపారు.కొత్తగా శంకుస్థాపనలు,ప్రారంభంలు,కొత్తగా సంక్షేమ పథకాల పంపిణీచేయరాదని తెలిపారు.అదే విధంగా తనిఖీల సంబంధించి అధిక మొత్తం లో నగదు,వస్తువులు సరైన ఆధారాలు లేకుండా తీసుకు వెళితే సీజ్ చేసిన వాటిని జిల్లా గ్రీవెన్స్ కమిటీ కి అప్పీల్ చేసుకోవాలని,జడ్.పి.సి.ఈ.ఓ.చైర్మన్ గా, డి.సి. ఓ కన్వీనర్ గా,డి.టి. ఓ సభ్యులుగా జడ్.పి.కార్యాలయం లో ఏర్పాటు చేసినట్లు,ఈ కమిటీ ప్రతి రోజు నగదు స్వాదీనం పై ఎన్నికల నిమిత్తం తీసుకు వెళ్ళటం లేదని సరైన ఆధారాలు చూపితే రిలీజ్ చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)జె.శ్రీనివాస్,పిచ్చయ్య(టి.అర్.ఎస్), నర్సి రెడ్డి (సిపిఐ(ఎం) ,లింగస్వామి (బిజెపి), మల్లికార్జున్ (టిడిపి),గౌస్ మోహియుద్దీన్ (ఎంఐఎం.),శంకర్ నాయక్, (కాంగ్రెస్),వి.యాదగిరి(బి.ఎస్పి),కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు కృష్ణ మూర్తి,ఎన్నికల డి.టి.విజయ్‌తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

*చండూరు,12అక్టోబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సన్‌షైన్ పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా న్కిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ బతుకమ్మ పండుగను సంస్కృతి సంప్రదాయలతో 9రోజులు అంగరంవైభవంగా మహిళలు ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని అన్నారు. పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు రకరకాలతో పూలతో పేర్చిన బతుకమ్మలతో పెట్టి బతుకమ్మపాటలు పాడుతు కోలాటాలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రధానోపాద్యాయులు,ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మేరీ మాటీ మేరా దేశ్

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త*

భారత ప్రభుత్వం పిలుపుమేరకు జాతయ సేవా పథకం ఆధ్వర్యంలో మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఆవరణలో ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మేర మాటీ మేరా దేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అమరవీరుల స్మారక స్థూప నిర్మాణానికి దేశం నలుమూలలనుండి మటి టసేకరణ ద్వారా ప్రతి పౌరుడికి, ప్రతి ప్రాంతానికి దేశభక్తిని సమగ్రత స్పృహ కల్పనకు భారత ప్రభుత్వం పూనుకోవడం హర్షణీయమని అన్నారు.విశ్వవిద్యాలయంలో ఇతర ఎన్ఎస్ యునిట్ల ద్వారా సేకరించిన మట్టిని ఢిల్లీకి పంపనున్నారు. కార్యక్రమంలో అధ్యా పకులు సిబ్బంది తుమ్మ కృష్ణారావు, అలువాల రవి, మద్దిలేటి, రేఖ, సైదులు, కోటయ్య, నాగరాజు,మారేశ్వర్ , లక్ష్మీప్రభ, శ్వేత, వాలంటీర్లు పాల్గొన్నారు.



# ఊగిసలాటలో పొత్తుల వ్యవహారం..కామ్రేడ్ల కలనెరవేరనా

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లాలోనే పారిశ్రామికంగా పేరుగాంచిన మిర్యాలగూడ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికలు కాంగ్రెస్, సిపిఎం పార్టీల అభ్యర్థుల్లో టికెట్ ఎవరిని వరించునుందో సందిగ్ధం సర్వత్రా నెలకొంది. ఈ సీటుపై మొదట కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం సామా జిక ఎ త్త, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు రఘువీర్‌రెడ్డిలల్లో ఒకరికి టికెట్ ఖరారు కానున్నట్లు పక్షం రోజుల నుండి ప్రచారం జరుగుతున్నప్పటికీ కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థుల జాబిత ప్రకటించకపోవడంతో మిర్యాలగూడ నియోజకవర్గం అంతటా చర్చనీయాంశంగా మారింది. తాజా సమాచారం ప్రకారం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి గురు, శుక్రవారాల్లో అభ్యర్థుల ఎంపిక జాబితా ప్రకటనకు సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈనెల 14న అమావాస్య ఉండడంతో ఈనెల 15న లేఖ 16న కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించేందుకు అధిష్టానం నిర్ణయించినట్లు తెలియవచ్చింది. ఇదిలా ఉండగా కాంగ్రెస్‌తో వామపక్షాల పొత్తుల్లో సిపిఐ, సిపిఎంలు తొలుతగా ఐదు స్థానాలను కేటాయించాలని కోరినప్పటికీ ఎన్నికలు సమీపించిన తరుణంలో షెడ్యూల్ ప్రకటనతో సిపిఐ రెండు స్థానాలు, సిపిఎం రెండు స్థానాలు సర్ధుబాటు చేసుకుంటామని తమకు కేటాయించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరుతున్న విషయం తెలియవచ్చింది. సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా మునుగోడు, ఖమ్మం జిల్లా కొత్తగూడెం, సిపిఎం పార్టీ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ, ఖమ్మం జిల్లా భద్రాచలం స్థానాలను కోరుతున్న విషయం విధితమే. కాంగ్రెస్ పొత్తుల్లో భాగంగా వామపక్షాలకు సిపిఐకి మునుగోడు, సిపిఎంకు భద్రాచలం స్థానాలతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సిపిఐ, సిపిఎంలకు రెండేసి స్థానాలు, ఎమ్మెల్సీ స్థానాలు ఇచ్చేందుకు పొత్తు కుదిరినట్లు తెలియవచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థుల టికెట్ ఖరారును త్వరితగతిన ప్రకటించేందుకు అధిష్టానం అసక్తి కనబరుస్తోంది. 2018 ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా అభ్యర్థుల ఖరారును అలస్యం చేయడంతో కాంగ్రెస్ పార్టీ భారీ నష్టాన్ని చవిచూసి రాష్ట్రంలో అధికారంలోకి రాకుండా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత తరుణంలో కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరుణంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఊపువచ్చిన నేపథ్యంలో అభ్యర్థుల ప్రకటనను విజయదశమి పర్వదినాన్ని ముందే ప్రకటించాలనే దిశలో అధిష్టానం యోచిస్తుంది.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

పరి రక్షించుకోవడం కోసం ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ తమ యూత్ సభ్యులతో 10కెఎం రన్‌ను మిర్యాలగూడ నుండి కొండ్రపోల్ వరకు నిర్వహించినట్లు 10కెఎం రన్ సభ్యులు పులి మురళిగౌడ్ తెలిపారు. గురువారం మిర్యాలగూడ నుండి కొండ్రపోల్ గ్రామం వరకు 12మంది సభ్యులతో కలిసి నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై 8 గ్రామాల గుండా 10కిలోమీటర్ల దూరం రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ మిత్రబృందంతో కలిపి గత రెండేళ్ల నుండి నెలకు ఒకసారి 10కెఎం రన్‌ను నిర్వహిస్తున్నామన్నారు. త్వరలో రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని



తమ సభ్యులతో కలిసి ఓటుహక్కుపై అవగాహన కల్పించేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఈ 10కెఎం రన్‌ను నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, అర్జున్, కొమ్ము రమేష్, వీరబాబు, ప్రవీణ్, రాజు, యాదయ్య, సుజిత్,కృష్ణస్వామి, సరేష్ తదితరులు పాల్గొన్నారు.


## ఆన్‌లైన్ వ్యాపారం మోసాలతో బసంతాపురంలో లక్షలు పోగొట్టుకున్న గ్రామస్తులు

రాజాపేట ప్రభాతవార్త:

ఆన్‌లైన్ బిజినెస్‌న పేరుతో ఫాక్స్ కాన్ బోగస్ సంస్థ అమాయకులను లక్షల రూపాయలు మోసం చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. బుధవారం బసంతాపురం గ్రామ బాధితులు తమ గోడును విలేకరులకు తెలుపుకున్నారు. గత ఏడు నెలల నుండి పాక్స్ కాన్ అనే ఆన్‌లైన్ సంస్థ చైన్ లింక్ ద్వారా ఏజెంట్లతో సంస్థల సభ్యులను పెంచుకొని రెట్టింపు డబ్బులు ఇస్తామంటూ ఆశ చూపించి అమాయకులను మోసం చేసింది. కొన్ని నెలలుగా ప్రజలకు డబ్బులు చెల్లిస్తూ సంఖ్య పెరిగి లక్షల రూపాయలు వారి నుండి వసూలు చేసిన తర్వాత ఒక్కసారిగా అట్టి బోగస్ సంస్థ కానరాకుండా పోయింది. గతంలో తుర్కపల్లి మండలంలో కూడా హిటాచి సంస్థ పేరుతో ఆన్‌లైన్ ద్వారా మోసం చేసినట్లు చెబుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగయ్య

భువనగిరి ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని కునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నుచ్చు నాగయ్యను యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ఉత్తర్వులు జారి చేయడం జరిగింది. ఈ సందర్భంగా నుచ్చు నాగయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి 30 సంవత్సరాలు పార్టీకి పనిచేస్తున్న సేవలను గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నాగయ్య రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు. నా నియామకానికి సహకరించిన అండెం సంజీవ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్‌కుమార్, భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి పంజాల రామాంజనేయులు గౌడ్, చందుపట్ల పిఎసిఎస్ చైర్మన్ ఎమ్మెల్యేన్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. నేటి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, వచ్చే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని అన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

గురువారం అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఆత్మకూర్ గ్రామంలోని బెల్ట్ షాపులపై రైడ్ చేయగా డబ్బేటి దయానంద్ ఇంట్లో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా రూ.5,778 విలువ గల 11.28 లీటర్ల మద్యం పట్టుబడిందని, దానిని స్వాధీనం చేసుకొని, దయానంద్‌పై కేసు నమోదు చేశారు. అదేవిధంగా ఆత్మకూర్ గ్రామంలోనే కోరే అశోక్ ఇంట్లో తనిఖీ చేయగా రూ.4,274 విలువ గల 3.8 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాదీనం చేసుకొని, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఆత్మకూరు(ఎం) ఎస్ఐ డి.నాగరాజు తెలిపారు.

## ఉద్యోగ విరమణ పొందిన అటెండర్‌కు ఘన సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం పారుపల్లి ప్రాథమిక పాఠశాల అటెండర్‌గా చక్కటి విధులు నిర్వర్తించిన మహబూబ్ అలీ ఉద్యోగ విరమణ సందర్భంగా గురువారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పలువురు సన్మానించి అభినందించారు. పూలమాలలు, శాలువాలు, ప్రత్యేక బహుమతులతో అటెండర్‌ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, ప్రతినిధులు, గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎనలేని సేవలు అందిస్తూ బడి పిల్లలను తన పిల్లలుగా చూసుకుంటూ పనిచేశారన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుంధర మాట్లాడుతూ.. అటెండర్ మహబబూబ్ అలీ ఉద్యోగరీత్యా ఆదర్శనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణి, రాణి, సర్పంచ్ ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి, వార్డు మెంబర్లు జూకంటి జానకి రాములు, మోత్కుపల్లి ప్రవీణ్‌కుమార్, ప్రైమరీ స్కూల్ చైర్మన్ భూపతి బాబు, మాజీ చైర్మన్ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.




## వెంకన్న నాయక్‌కు ఘనంగా వీడ్కోలు

త్రిపురారం,12అక్టోబర్,ప్రభాతవార్త:



మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన లావురి వెంకన్న నాయక్ నిడమనూరు మండలం తుమ్మడం జిల్లా పరిషత్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయనకు పాఠశాల యాజమాన్య కమిటి , ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ భిక్షం ,ఉపాద్యాయులు నందిపాటి గోపి సత్యనారాయణ, సైదయ్య, అంజమ్మ, మాక్లా నాయక్, దశరథ నాయక్, శ్రీదేవి,దుర్గా మల్లేశ్వరి,జ్యోతి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణం హౌసింగ్‌బోర్డుకాలనీలోని లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌లో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభించేలా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి విద్యార్థినిలు అటపాటలతో బతుకమ్మకు నీరాజనాలు అర్పించారు. ప్రపంచం సుఖకాంతులతో వర్థిలాలని దీవించమ్మా అంటూ పార్వతిదేవి ప్రతిరూపంగా భావించే బతుకమ్మను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కెకె జయరాజన్, ఝూన్సీ, ఉపాధ్యాఉలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.12.11లక్షల నగదు పట్టివేత

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 12 ప్రభాతవార్త




ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. గురువారం మిర్యాలగూడ మండలం అలగడప టోల్‌గేట్ వద్ద రూరల్ ఎస్ఐ నర్సింహులు అధ్వర్యంలో తనిఖీలు చేస్తుండగా కారులో ఎలాంటి అధారాలు లేకుండా రూ.11లక్షల నగదును తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. అదే విధంగా అడవిదేవులపల్లి పోలీసులు తనిఖీ చేయగా రూ.1.10లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులకు పట్టుబడిన నగదును జిల్లా ట్రెజరరీ కార్యాలయానికి పంపినట్లు తెలిపారు.

# ఎన్నికల నిర్వహణకుక రాజకీయ పార్టీలు సహకరించాలి

**ఆలేరు, అక్టోబర్ 12, (ప్రభాతవార్త):**

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి అన్నారు. గురువారం ఆలేరు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఆలేరు నియోజకవర్గానికి చెందిన గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటరు జాబితా గురించి తెలపనైనది, సంబంధితులకు పారం 9,10,11 వారికి ఇవ్వనైనది. పారదర్శకమైన, ఎలాంటి తప్పులు లేని ఓటరు జాబితా తయారీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, ఎంఎ ఏజాజ్, కలకుంట్ల లోకేష్, బడుగు జహంగీర్, ఎంఏ ఎగ్బల్, అధికారులు సీనియర్ అసిస్టెంట్ కిస్తూ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అదనపు ఎస్పీ ఎం. నాగేశ్వరరావు

**సూర్యాపేట క్రైం, అక్టోబర్ 12, (ప్రభాతవార్త):**



పట్టణ కేంద్రంలోని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ బదిలీ మేరకు రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుండి అదనపు ఎస్పీ ఎం.నాగేశ్వర రావుకి గురువారం జిల్లా ఇంచార్జి ఎస్పీగా బాధ్యతలను ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు ఎస్పీ నాగేశ్వరరావు జిల్లా పోలీస్ కార్యాలయం నందు సూర్యాపేట జిల్లా ఇంచార్జి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు.

## ఎన్నికలకు కమ్యూనిస్టులుసిద్ధం కావాలి

**మోత్కూర్ (ప్రభాతవార్త):**




రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశవాదులను ఓడించేందుకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం మోత్కూర్‌లో జరిగిన సీపీఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల్లో రెండో రోజు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైయ్యాయని విమర్శించారు. అవకాశవాద రాజకీయ, నాయకులను ప్రజలు స్థానిక సమస్యలపై నిలదీయాలని అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి, మోత్కూర్ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, గుండాల మండల కార్యదర్శి మద్దేపురం రాజు, ఆత్మకూరు మండల కార్యదర్శి వేముల బిక్షం, రాచకొండ రాములమ్మ, దడిపల్లి ప్రభాకర్, పోతర బోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నమిల ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**రాజాపేట (ప్రభాతవార్త):**



రాజాపేట మండలం నమిల ఉన్నత పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు బతుకమ్మ పువ్వులు సేకరించి అందంగా బతుకమ్మను పేర్చి పాఠశాల మైదానంలో కలిసి సంతోషంగా ఆడుకున్నారు. బతుకమ్మ పాటలు పాడుకుంటూ చుట్టూ తిరుగుతూ పండుగ జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బతుకమ్మ పండుగ మరింత గుర్తింపు రావడం పట్ల మహిళా టీచర్లు వివరించారు.

## అనంతారం అరబిందో మాత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**పెన్‌పహాడ్, అక్టోబర్ 12, (ప్రభాతవార్త):**



మండల పరిధిలోని అనంతారం గ్రామంలో అరబిందో మాత ఇంగ్లీష్ మీడియం స్కూల్ యందు ముందస్తు బతుకమ్మ సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తంగేడు, గునుగు, బంతి రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి అలంకరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మస్తాన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటే పువ్వులను దైవముగా ఆరాధించే పండుగని తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిక విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శివ శివాని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు

**మోత్కూర్ (ప్రభాతవార్త):**



శివ శివాని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు గురువారం ఘనంగా బతుకమ్మ సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయ బృందంతో వైభవంగా పండుగను ఆటపాటలతో ఉత్సాహంగా అత్యంత వైభవంగా జరుపుకున్నారు. శుక్రవారం నుండి పాఠశాలకు దసరా సెలవులు ఇవ్వనుండడంతో విద్యార్థులు ఇంటినుండి తెచ్చుకున్న తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. అనంతరం సమూహంగా వెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నల్ల సత్యనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ నల్ల సిమ్హా, ఉపాధ్యాయ బృందం బతుకమ్మ, దసరా పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

## ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబురాలు

**మోత్కూరు, (ప్రభాతవార్త :**

మోత్కూరు ఉన్నత పాఠశాల విద్యార్థినిలు గురువారం ఘనంగా బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. శుక్రవారం నుండి పాఠశాలకు దసరా సెలవులు ఇవ్వనుండడంతో విద్యార్థులు ఇంటినుండి తెచ్చుకున్న తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. అనంతరం సమూహంగా వెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రాంరెడ్డి, అంజయ్య, రాంప్రసాద్, దుర్గాప్రసాద్, రవి, వెంకటాచారి, అచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకన్న, సైదులు, మంజుల, లత, లలితకుమారి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్

**మోతె, అక్టోబర్ 12, (ప్రభాతవార్త):**



కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించేందుకు మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి గడగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఈ నెల 13 నుంచి 15 వరకు గడపగడపకు కార్యక్రమంలో బాగంగా మూడు రోజుల పాటు మాజీ ఎమ్మెల్యే పద్మావతి పర్యటించి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు వివరిస్తారని ఆయన తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమను విజయవంతం చేయాలన్నారు.

## డీడీలు కట్టిన సభ్యులకు గొర్లు పంపిణీ చేయాలి

**ఆలేరు, అక్టోబర్ 12, (ప్రభాతవార్త):**



యాదాద్రి భువనగిరి గొర్ల పెంపకదారులు ఈ నెల 10వ తారీఖున డీడీలు కట్టిన గొర్ల పంపిణీ చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా గొర్ల కాపరుద్దారుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ జెల్లి నర్సింహులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు జె. ఉప్పలయ్య, బందెల సుభాస్, బీరుమాల్ల బాలయ్య, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**మోతె, అక్టోబర్ 12, (ప్రభాతవార్త):**



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో విద్యార్థులు, ఉపాధ్యాయినీలు, బతుకమ్మ పాటలతో కోలాటం చేస్తూ చూపరులను అలకరించారు. నృత్యాలు చేస్తూ గ్రామంలో తిరుగుతూ అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**పెన్‌పహాడ్, అక్టోబర్ 12, (ప్రభాతవార్త):**

మండలంలోని దర్శపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు బొల్లికొండ మనోహర్ సోదరుడు వెటర్నరీ డాక్టర్ బొల్లికొండ నాగరాజు గత కొద్ది రోజుల క్రితం మృతి చెందగా గురువారం మృతుని కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

# వృత్తి విద్య నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ తుర్కపల్లి మండలం రాంపూర్ నందు వృత్తివిద్య నైపుణ్యాలలో భాగంగా ఇంటర్ షిప్, వృత్తి విద్య నైపుణ్య శిక్షణ కొరకు రెండు విభాగాలు బ్యూటీ అండ్ వెల్నెస్, మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ భువనగిరిలో గల మైక్రో కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్, లైట్స్ బ్యూటీపార్లర్ నందు పది రోజులు శిక్షణ పొందుతున్నారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.మధు ప్రకాష్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సాధారణ విద్యతోపాటు వృత్తి విద్యను కూడా క్రమశిక్షణతో అభ్యసించి భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందాలని విద్యార్థులను కోరుతూ 10రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్య బోధకులు సునీత, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కుటుంబ పాలనకు ముగింపు పలకాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ కుటుంబ పాలనకు ముగింపు పలకాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, యాదాద్రి భువనగిరిజిల్లా బిజెపి ఎన్నికల ఇంచార్జ్ సోమ వీర రాజు, జిల్లా బిజెపి అధ్యక్షుడు పివి శ్యామ్‌సుందర్రావులు అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జేయం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలనను అంతం చేసే సమయం ఆసన్నమైందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి విఆర్ఎస్ ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని అన్నారు. కుటుంబ రాజకీయాలకు, మతత్వ పార్టీలకు వ్యతిరేకించిన ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఓటు అడిగే అర్హత లేదని అన్నారు. రైతులకు రూ.6వేలు, రూ.2వేల ఎరువుల సబ్సిడీ, సోలార్, రైతులకు సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫారాలను రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం 42 సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. రూ.42 లకు కిలో బియ్యాన్ని కొని రాష్ట్రంలో బిజెపి ఉచితంగా బియ్యాన్ని అందజేస్తున్నట్లు తెలిపారుజ పాఠశాలలో మధ్యాహ్న బోజన పథకం, క్లాస్ రూమ్స్ క్లీనింగ్, పుస్తకాలు, దుస్తులు, ఇతర సౌకర్యాలు కేంద్ర ప్రభుత్వాన్ని నిధులతోనే జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఎయిమ్స్, మెడికల్ కాలేజీలను, నేషనల్ హైవే రోడ్లను, 14-15 కింద 40నుంచి 60లక్షల నిధులను, అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను రాష్ట్రంలో అమలు



పరుస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో అవినీతి పాలనకు అంతమొందించాలని అన్నారు. కుంటుపడిన కుటుంబ పాలనను పూలదోయాలని అన్నారు. బిజెపి ప్రతీ కార్యకర్త సైనికుల వలె పనిచేసి రాష్ట్రంలో బిజెపి గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ గౌడ్, సూదగాని హరిశంకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్ ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు కుప్పకొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు పెండెం నరసింహులు, శ్రీనివాస్, బూతు అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని ఆశీర్వదించండి

**భువనగిరి ప్రభాతవార్త:**

భువనగిరి పట్టణంలోని పలు ప్రాంతాల్లో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమా శంకర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లను కోరారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న బీజేపీ మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు భువనగిరి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఓటర్లను కలిసి బీజేపీ ఆశీర్వదించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పివి శ్యామ్ సుందర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నార్ల నర్సింగ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్త, జిల్లా కార్యదర్శి, మున్సిపల్



కౌన్సిలర్ రత్నపురం బలరామ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎంగలి లక్ష్మణ్, రామకృష్ణ, మల్లిఖార్జున్, రాకేష్, కిరణ్, సతీష్, సాయి, హరి మహేందర్, వెంకటేష్, కృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వభారతి గ్లోబల్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వ భారతి గ్లోబల్ స్కూల్లో గురువారం సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థినీలు బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సందిల రాజు గౌడ్, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, బాలకృష్ణ, రాధ, సంతోష్, లావణ్య, శైలజ, రాజేశ్వరి, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పడాల హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాల మెమోరియల్ హైస్కూల్లో గురువారం సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా మన రాష్ట్ర పండుగ అయన బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ మట్లాడుతూ..బతుకమ్మ, దసరా పండుగల యొక్క వైభవాన్ని వివరించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్‌ఘాతానికి గురై పాడి ఆవు మృతి

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

ఆత్మకూరు(ఎం) మండలం మొరిపిరాల గ్రామం చెందిన యాస రాజిరెడ్డికు చెందిన కోడె ఆవు గురువారం సాయంత్రం 4 గంటలకు గడ్డి మేసుకుంటు పోయి కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించింది. దాని విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని రాజిరెడ్డి తెలిపారు. ఈ విషయమై పంచనామా నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదించారు.

## యాద్రాద్రి భువనగిరి




# ఎంపి బడుగుల లింగయ్యయాదవ్ నిధులతో ఓపెన్ జిమ్ ఏర్పాటు

**వేములపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారం, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ నిధులతో వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామపంచాయతీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ ఇచ్చిన మాటకు కట్టుబడి పది రోజుల్లోనే ఓపెన్ జిమ్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలను అందించి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతో యువకులు తమ దేహదారుఢ్యాన్ని పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రావులపెంట గ్రామ ప్రజల పక్షాన మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్‌లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బుగ్గబావిగూడెంలో బతుకమ్మ సంబరాలు

**పెద్దవూర, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



మండలంలోని బుగ్గబావిగూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్‌లలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రకృతి ప్రసాదించిన తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించి ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రా ధం ోపాధ్యాయురాలు శారదా, అంగన్‌వాడీ టీచర్ రజిత, రోజా, ఏఎన్ఎం శైలజ, ఆశ, లక్ష్మి, తల్లులు సంధ్య, సరిత, స్వరూప, సైదమ్మ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు

**మోటకొండూర్ ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి కోలాటం నృత్యాలతో సాంప్రదాయ బద్ధంగా విద్యార్థులందరూ ఉత్సాహంగా బతుకమ్మ పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రఘురాం రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ భుమండ్ల రవీందర్ , ఉపాధ్యాయులు దానయ్య, ప్రభాకర్ రెడ్డి, ఆచంట భాగ్యశ్రీ, అబ్జాలోనిషా, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను మోసం చేయడానికి వస్తున్న బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పండి

## 7వ రోజు విజయవంతమైన ప్రజా దీవెన యాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త.


ప్రజలను మరోసారి మోసం చేయడానికి వస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ప్రజలకు పిలుపునిచ్చారు. రామగుండం నియో జక వర్గంలో మక్కాన్‌సింగ్ చేపట్టిన ప్రజా దీవెన యాత్రలో భాగంగా 7వ రోజు గురువారం నాడు మున్సిపల్ ఏరియా లోని పలు డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రకటించే పథకాలు కేవలం నోటి మాటకేనని, ఏ ఒక్క హామీ కూడా పేద కుటుంబానికి పూర్తి స్థాయిలో చేరలేదని, పేదల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్ అధ్యక్షులు జక్కుల రాజేందర్, 49వ డివిజన్ కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో, 40వ డివిజన్ అధ్యక్షులు దూళి కట్ట సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యాత్రలో మక్కాన్‌సింగ్ పాదయాత్ర చేస్తూ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాజ్‌ఠాకూర్‌కు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అలాగే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ దాదాపు గత 25 సంవత్సరాలుగా రామగుండం ప్రాంత ప్రజలకు



అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న తనను రామగుండం శాసన సభ్యునిగా గెలిపించచాలని, ఈ ప్రాంత సమస్యలను అసెంబ్లీలో గలమెత్తి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగ నోటిఫికేషన్ లేక యువకులు నిరుద్యోగులుగా మారారని, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్థానికంగా ఉన్న ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్, సింగరేణి ఓసిపిలలో స్థాని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని మాయ మాటలు చెబుతున్నారని, పూర్తిగా ఏ ఒక్క డివిజన్ కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయలేదని, రోడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 11 కోట్ల రూపా యలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఇప్పటి వరకు వినియోగంలోకి తీసుకు రాలేదని అన్నారు. ఈ ప్రాంత వనరులను దోచుకోవడానికి మాయ మాటలు చెప్పి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని, బిఆర్ ఎస్‌కు బుద్ధి చెప్పాలని కో రారు. రానున్న కాం గ్రెస్ ప్ర భుత్వంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ ద్వారా ప్రజలకు 10లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని, ప్రతీ మహిళకు 2500 రూపాయలు ఇస్తామని, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు రుణ మాఫీ చేస్తామని, రేషన్ షాపులో 9 రకాల వస్తువులను అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఎస్సీ, బిసి, మహిళా విభాగం, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా తిప్పారపు శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా తిప్పారపు శ్రీనివాస్‌ను నియమించారు. ఈ మేరకు పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా తిప్పారపు శ్రీనివాస్ నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, నియమించిన కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్‌కు, సహకరించిన సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్, పాతపల్లి రవి, సనా ఫక్రుద్దీన్, ముస్తాఫా, గట్ల రమేష్, కొప్పుల శంకర్, నాయిని ఓదెలు, సింహాచలంకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ నిర్మాణం కూల్చివేత

గోదావరిఖని, ప్రభాతవార్త.

స్థల వివాదంలో కోర్టు విచారణలో ఉండగా, అక్రమంగా నిర్మించిన గోడను గురువారం రామగుండం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులుకూల్చివేశారు. నగర పాలక సంస్థ 26వ డివిజన్ మార్కండేయకాలనీ శివాలయం సమీపంలో ఖాళీ స్థలం వివాదం హైకోర్టు విచారణలో ఉండగానే కొందరు వ్యక్తులు అక్రమంగా గోడ నిర్మిస్తున్నారని నగర పాలక సంస్థ కమీషనర్ దృష్టికి రావడంతో తగు చర్యల నిమిత్తం ఆయన పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కమీషనర్ ఆదేశాలతో పట్టణ ప్రణాళిక విభాగం అధికారి తిరుపతమ్మ సిబ్బందితో కలిసి వెళ్లి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.



## శుభోదయ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ సంబురాలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు బతుకమ్మ పండుగ సంబురాల్లో భాగంగా విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. దీనిలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ రకాల సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ఈ బతుకమ్మ వేడుకలకు మున్సిపల్‌చైర్ పర్సన్ జింధం కళ హాజరై మండల ప్రజలకు, విద్యార్థులకు ముందస్తు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శుభోదయ పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపాల్ గంప సుధాకర్, పిఈటి అజయ్ కుమార్, అనిల్, సుజాత, కళావతి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని ఔదార్యం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల చిన్న లింగాపూర్ గ్రామానికి చెందిన 6, 7వ తరగతి చదువుతున్న రేగుల గౌతం, రేగుల వంశీలు నిరుపేద విద్యార్థులు కావటంతో అదే పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు హరి కృష్ణ రెడ్డి నిరుపేద విద్యార్థులకు దసరా పండుగకు గాను నూతన దుస్తులను అందజేశారు. తండ్రి చనిపోయి, తల్లి అనారోగ్యానికి గురై రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద విద్యార్థులకు సాయం అందించడం సంతోషంగా ఉందని ఉపాధ్యాయుడు పేర్కొన్నారు.

## ప్రయాణికులకు ఆర్టీసీ పండుగ ఆఫర్

మంథని - ప్రభాతవార్త

దసరా పండుగను పురస్కరించుకుని ఈనెల 21 నుండి 23వ తేదీల్లో అదేవిధంగా 28 నుండి 30వ తేదీల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి రూ.11లక్షల విలువైన బహుమతులను అందుకోవాలని మంథని ఆర్టీసీ డిఎం రాజశేఖరం తెలిపారు. ఈనెల 21 నుండి 24, 28నుండి 30వ తేదీల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించు వారు తమ ప్రయాణం పూర్తి అయిన తరువాత టికెట్ వెనుక పేరు ఫోన్ నంబర్ రాసి ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్సులో టికెట్లు వేయాలని ఆయన తెలిపారు. లక్కి డ్రాలో గెలుపొందిన వారికి రూ. 11లక్షల విలువైన బహుమతులు ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా అందుకుంటారని ఆయన తెలిపారు. దీనిని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 040- 69440000,7382846352 నంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

## కాకతీయస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



దసరాపండగను దృష్టిలో పెట్టుకుని ఈనెల 13నుండి పాఠశాలలకు దసరా సెలవులు ఉండటంతో గురువారం పట్ట ణంలోని కాకతీయస్కూల్లోలో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు వి ద్యార్థినీలు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి కోలాటాలను ఆడారు. ఈ సందర్భంగా ప్రిన్స్‌పాల్ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అతి పెద్దపండుగ అయిన బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా నిర్వహించుకుంటారని ఈ పండుగ ద్వార మన సంస్కృతి, సంప్రదాయం కాపాడుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికి సత్తుపిండి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్లు రవికిరణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి,శ్రావణ్‌రెడ్డి, స్రవంతి మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుకు కలెక్టర్ స్పందన

మంథని - ప్రభాతవార్త

మంథని ప్రాంతంలో ఇటీవల వరదలతో మానేరు గోదావరి నదులతో తీర ప్రాంతాల్లోని పంటపోలాల్లోకి వరదనీరు వచ్చి పంటపోలాల్లో ఇసుకమేటలు వేయటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురందర్‌రెడ్డి మంథనిలో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ స్పందించారు. ఈ మేరకు గురువారం ఆయనకు లేఖను కలెక్టర్ కార్యాలయం నుండి అందింది. ఈనెల 10న జిల్లా కేంద్రంలో ప్రత్యేక సమావేశం గనులు భూగర్భ శాఖ అధికారులతో నిర్వహించి ఇసుక కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామాల్లో పంటపొలాల్లో ఏర్పడ్డ ఇసుక మేటలపైన సమగ్ర నివేదిక తీసుకుంటారని నిబంధనల మేరకు చర్యలు తీసుకుని ఫిర్యాదుదారుడు సురేందర్‌రెడ్డి వివరించటం జరుగుతుందని ఈమేరకు ఆయన కు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి లేఖను పంపించారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో జన్మదిన వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో అంగన్‌వాడీ మూడవ కేంద్రంలో చిన్నారులకు గుర ువారం జన్మదిన వేడుకలను నిర్వహించారు. అంగన్‌వాడీ ఉపా ధ్యాయరాలు అనిత ఆధ్వర్యంలో చిన్నారులకు జన్మదిన వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు సరోజన, పిల్లలు, వారి తల్లులు పాల్గొన్నారు.

# రైతులకు రుణమాఫీ నిధులు అందించాలంటు ధర్నా - సిపిఐ

గరిడేపల్లి అక్టోబర్ 12 ప్రభాతవార్త

రైతులకు రుణమాఫీకి నిధులు కేటాయించపోవడం అంటే రైతులను మోసం చేసినట్లేనని వెంటనే రైతుల రుణాలను వడ్డీతో ప్రభుత్వమే చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన గరిడేపల్లి వ్యవసాయశాఖా కార్యా లయం ఎదుట సిపిఐ ఆధ్వ ర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రైతు రుణమాఫికి నిధులను విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించినప్పటికి నేటికి చాలామంది రైతుల ఖాతాలో జమ చేయకపోవడం రైతులను మోసం చేయ టమేనన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమ యంలో రైతులకు లక్ష రూపాయల రుణం మాఫీ చేస్తామని హామి ఇచ్చి రైతుల ఓట్లతో గద్దెనెక్కి ఐదు సంవత్సరాలు పూర్తివుతున్నప్పటికి నేటికి అమలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. బ్యాంకులలో తీసుకున్న రుణా ల వడ్డీలు పెరిగిపోయి రైతులను బ్యాంకుల వారు మొండి బ కా యి దారులుగా జా బి తాలో పెట్టి రైతుల పరువు తీస్తున్నారని తెలిపారు. రైతులకు రుణ మాఫీ చేసినట్లు చెప్పి రైతులకు రుణమాఫీ నిధు లు జమ చేసినట్లుగా మెసెజీలు పంపించారని, బ్యా ంకులకు వెళితే మీ ఖాతాలో జమకాలేదని రైతులకు బ్యాంకు అధికారులు చెప్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో రుణమాఫీ చే యకపోవడం వల్ల అసలు కంటే వడ్డీ ఎక్కువ అయ్యిందని ప్రభుత్వం హామి ఇచ్చిననాటినుంచి నేటి వరకు అయిన వడ్డీని కూడ ప్రభుత్వమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని మండల వ్యవ



సాయ అధికారి ప్రియ తమ కు మార్కు అందచేశారు. కా ర్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజన్‌రెడ్డి, కడియాల అప్పయ్య, వేశాలఆం జనే యు లు, రైతు సంఘం నాయకులు పోకల సాంబయ్య, ఈద సుధాకర్, ఈద వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి తాళ్ల తిరపయ్య పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

బైపాస్‌రోడ్డులోని తపోవన్ హైస్కూల్లో గురువారం ముందస్తు బతుకమ్మ ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఎంగిలిపూల బతుకమ్మ పేరుతో జరిగే ఈ ప్రారంభ కార్యక్రమంలో విద్యార్థులు ఉదయాన్నే రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మలను స్వయంగా పేర్చి పూలను పూలతో పూజించారు. తదుపరి ఆడిపాడి ఊరేగింపుగా వెళ్లి మోత శివారులోని చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు అందరిని ఆకర్షించాయి. ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్, ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోష కులు పాల్గొన్నారు.

# దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నవదుర్గా సేవా సమితి జగిత్యాల వారి ఆధ్వర్యంలో దుర్గా శరన్నవరాత్రి ఉత్స వ కార్యక్రమాలకు హాజరు కావాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కు ఆహ్వాన పత్రికను అందజేసిన నవదుర్గా సేవా సమితి సభ్యులు

# రక్తదానం చేసిన యువకుడు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన పి.కావ్య అనే అమ్మాయికి ప్లేట్‌లేట్స్ తగ్గడంతో పరిస్థితి విషమంగా ఉండడం వల్ల డాక్టర్ సంజయ్‌కుమార్ ఫోన్ చేయడం వల్ల గోపు రాజేష్ ఓ పాజిటివ్ ప్లేట్‌లేట్స్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కటారి వంశీరావు భారతపు రమేష్, తుకుంట్ల సుమన్‌రావు, చిట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులు డాక్టర్ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నాగారం గ్రామంలో దళితుల ధర్నా

ధర్మపురి,ప్రభాతవార్త :



దళితబంధు పథకంకు అర్హులను పక్కనపెట్టి, అనర్హులను ఎంపిక చేశారంటూ మండలంలోని నాగారం గ్రామంలో దళితులు గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనర్హులను జాబితా నుండి తొలగించి అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఒక్కరికే రూ.10 లక్షలు ఇవ్వకుండా 10 మంది లబ్దిదారులకు రూ.1 లక్ష చొప్పున అందిస్తే చాలా పేద కుటుంబాలకు లబ్ది జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే, అనర్హులకు పంపిణీ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ సతీమణి రాధిక

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 18,17వ వార్డుల్లో ఇంటింటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలను వివరిస్తూ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సతీమణి రాధికసంజయ్. మాట్లాడుతూ జగిత్యాల పట్టణాన్ని బిఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, మౌళిక సదుపాయాలు కల్పించామని, అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని మరొకసారి ఆదరించాలని అన్నారు. వెంట కౌన్సిలర్లు చుక్క నవీన్, సిరికొండ పద్మసింగరావు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ు, యువక ులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ నిబంధనలను పాటించాలి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిర్వహించిన తనిఖీలలో నగదును సీజ్ చేసినట్లు స్థానిక ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ నిబంధనల ప్రకారం 50 వేల రూపాయలకంటే ఎక్కువ నగదును ఎటువంటి ఆధారాలు లేకుండా తీసుకువెళితే నగదును స్వాధీన పరుచుకుంటామని ఎస్సై సైదాబబు ఒక ప్రకటనలో తెలిపా రు. తనిఖీలలో భాగంగానార్కట్‌పల్లి క్రాస్ రోడ్డు వద్దచిన్నతుమ్మలగూడెం గ్రామానికి చెందిన యానాల నర్సిరెడ్డి వద్ద నుండి 6 లక్షల రూపాయలు, చిప్పలపల్లి గ్రామం వద్ద బల్లెం ఏశమ్మ నుండి రూ.1.30 లక్షల రూపాయలు స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు.

# వాణి విద్యాలయం హైస్కూల్‌లో విద్యార్థుల బతుకమ్మ సంబురాలు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలో వాణి విద్యాలయం హైస్కూల్ ఆ ధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. వి ద్యార్థులు రంగు రంగుల పు వ్వులతో బతుకమ్మను పేర్చి, పసుపుతో గౌరమ్మను చేసి బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ అనంత రెడ్డి, పిల్లి మహేష్ మాట్లాడుతూ తెలంగాణ అంటేనే సంస్కృతి సంప్రదాయాలకు పెట్టింది పేరు అని అన్నారు. తెలంగాణ ఆడ పడుచులందరూ ఘనంగా జరుపుకునే ఎంగిలి పూల బతుకమ్మ పండుగను పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. చిన్నారులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాము మాట్లాడుతూ వేములవాడ ప్రజలకు, స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# అక్టోబర్ 16 నుంచి ఓపెన్ ఎస్ఎస్‌సి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అక్టోబర్ 16 నుంచి ఓపెన్ ఎస్ఎస్‌సి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్ఎస్‌సి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలను అక్టోబర్ 16 నుంచి అక్టోబర్ 26 వరకు నిర్వహిస్తుందని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పెద్దపల్లి సెంటర్‌లో ఎస్ఎస్‌సి పరీక్షలకు 184 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు పెద్దపల్లి సెంటర్‌లో ఇంటర్మీడియట్ పరీక్షలకు 322 మంది విద్యార్థులు, మొత్తం జిల్లాలో ఓపెన్ పరీక్షలకు 506 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులు సంబంధిత అధ్యయన కేంద్రానికి వెళ్లి హాల్ టికెట్ పొంది తప్పనిసరిగా పరీక్షలకు హాజరు కావాలని జిల్లా విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోలీసుల విస్తృత తనిఖీలు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద గురువారం ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తన సిబ్బందితో కలిసి విస్తృతంగా



తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా డబ్బులు వాహనాల ద్వారా తరలిస్తారన్న క్రమంలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేగాకుండా అనుమానితుల నుంచి వివరాలను సేకరించారు. వాహనాలు పత్రాలు సరిగ్గా ఉంచుకోవాలని ఆయన సూచించారు. డబ్బులు తీసుకెళ్లే క్రమంలో దానికి సంబంధించిన రశీదు ఉంచుకోవాలని సూచించారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ మధునయ్య, సిబ్బంది రాజు పాల్గొన్నారు.

# మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి విజయం ఖాయం

### ...బిజెపి

*మర్రిగూడ,12అక్టోబర్,ప్రభాతవార్త:*

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఘన విజయం సాధిస్తారని బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు ,మర్రిగూడ మాజి ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతోనే మర్రిగూడలో 30 పడకల ఆసుపత్రి ప్రారంభం అయ్యిందన్నారు.గట్టుప్పల మండల ఏర్పాటుతోపాటు చండూరు రెవెన్యూ డివిజన్‌గా మారిందని, ప్రజల కోసం పదవిని సైతం లెక్క చేయకుండా త్యాగం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. పదవులతో పని లేకుండా పేద ప్రజలకు ఏ ఆపద వచ్చినా



ఆదుకునే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మునుగోడు ప్రజలు పట్టం కడతారని అన్నారు. కాంగ్రెస్,టిఆర్ఎస్ పార్టీలు ఒక్కటైనా మునుగోడులో కమలం జెండా ఎగరడం ఖాయం అని అన్నారు. పార్టీలకు అతీతంగా కోమటిరెడ్డికి అభిమానులు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎలిమినేటి సత్తిరెడ్డి ,శిలువేరు వెంకటేష్, జమ్ముల వెంకటేష్ గౌడ్, బోయపల్లి శ్రీరాములు ,గ్యార గోపాల్,గ్యార యాదగిరి, మామిడి పరశురాం పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమం

### -డాక్టర్ వంశీకృష్ణ

*చింతపల్లి, ప్రభాతవార్త :*

పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమమని, గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. చింతపల్లి మండల విటీ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పిహెచ్సి డాక్టర్ వంశీ కృష్ణ గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికీ సలహాలు, సూచనలు అందజేశారు. ఆరోగ్య లక్ష్మి పథకంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ..పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమంమని గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారం పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు, మాంసం, చేపలు ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు. దాని వలన రక్తహీనత లేకుండా సుఖప్రసవము జరుగుతుందని తెలియజేశారు. బరువు తక్కువ పిల్లలు పుట్టడం వలన వారికి ఎలాంటి అనారోగ్యం వచ్చిన తొందరగా కోలుకోలేరని పూర్తి అనారోగ్యానికి గురి అవుతారని తెలియజేశారు. బరువు తక్కువ పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక శ్రద్ధ



వహిస్తున్నామని, వారికి అదనంగా ఒక గుడ్డు 100ఎంఎల్ పాలు బాలామృతం ప్లస్ ఇచ్చి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్నట్లు, తెలిపారు. విటమిన్లు మినరల్స్ అన్ని రకాల పోషకాలు గల ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంఓల సూపర్వైజర్ జ్ఞానేశ్వరీ, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, వసంత, బుజ్జిచ ఆయాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి కుల గణన చేపట్టాలి

### .... వీరమల్ల కార్తీక్ గౌడ్

*చండూరు ,12అక్టోబర్,ప్రభాతవార్త:*

బీసీ కుల గణన చేపట్టాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఉన్న సమగ్ర కుటుంబ సర్వే లెక్కలను బయట పెట్టాలని బిసి యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ గౌడ్ అన్నారు. గురువారం చండూరు మున్సిపాలిటీలో బిసి సంఘం కార్యాలయంలో ఆ సంఘం చండూరు మండల అధ్యక్షులు మామిడి రాజు గౌడ్ అధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిజెపి ,టిఆర్ఎస్‌లు బిసిలను మభ్యపెట్టడానికే మాట్లాడుతున్నారని, వారికి బిసిలపై చిత్తశుద్ధి లేదని, ఇందుకు జనగణ నిర్వహించకపోవడమే నిదర్శనం అన్నారు. బిఇసల లెక్కలు తీయాలని ప్రతి రోజు ఒకరిపై ఒకరు ఆరోపణలు



చేసుకుంటూ బిసిలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని ఆన్నారు. ఇదేవిదంగా కొనసాగితే రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం మును గోడు నియోజవవర్గ అధ్యక్షులు బండిగారి శ్రీధర్‌గౌడ్, చండూరు పట్టణ అధ్యక్షులు మధు, బిసి యువజన సంఘం నాయకులు ,పాల్గొన్నారు.

## గాంధీజి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

*నాంపల్లి ,12అక్టోబర్,ప్రభాతవార్త:*



నాంపల్లి మండల పరిధిలో గాంధీజి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధించే పెద్ద పండుగ అని తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి, నాగరికత, సంప్రదాయాలు ఉట్టిపడేలా జరుపుకునే పూల పండుగ బతుకమ్మఅని అన్నారు. ప్రకృతిలో లభించే సహజసిద్ధమైన రకరకాల పూలతో మహిళలందరూ అందంగా బతుకమ్మను పూర్చి ఆనందోత్సాహలమద్య ఆడిపాడి జరుపుకునే అద్భుతమైన పండుగన్నారు.అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు అందంగా పేర్చిన బతుకమ్మలను ఒక్క దక్కరకు చేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు, కోలాటాలతో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గాంధీజి విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకనన, ప్రిన్సిపాల్ బంధనాదం, సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్బంగా బ్లైండ్ వ్యక్తికి చేయూత

*గుర్రంపోడ్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*

ప్రపంచదృష్టి దినోత్సవం సందర్భంగా సామాజిక సేవకురాలు కంబాల శివలీల తమ ఆధ్వర్యంలో గుర్రంపోడ్ మండలంలోని లక్ష్మిదేవిగూడెం గ్రామానికి చెందిన రొయ్య అంతయ్య రెండు కండ్లకు చూపు పూర్తిగా కనిపించని పరిస్థితిలో ఉన్నారు అని తెలుసుకొని సామాజిక సేవకురాలు కంబాల శివలీల, భిక్షల మహేష్ అంతయ్యని మర్యాదపూర్వకంగా కలిసి వారిని పలకరించి బియ్యం,నూనె, కూరగాయలు, నిత్యావసర సరుకులు అందించడం జరిగింది నిత్యావసర సరుకులు పంపిణీకి సహకరించిన కృష్ణమచారి,ప్రభుదాసు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సరస్వతి, ప్రకాశ్, బాలయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.






## వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు తొలగింపు

*మునుగోడు అక్టోబర్ 12 ప్రభాతవార్త*



రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు మండలకేంద్రంలో ప్రధాన కూడళ్లలో, రోడ్ల మార్గంలోని భవనాలపై వివిధ రాజకీయ పార్టీల నాయకుల వాల్ రైటింగ్‌లు, ఫ్లెకీ ్సలు, జెండాలు, వాల్‌పోస్టర్లను గురువారం గ్రామ పంచాయితీ కార్యదర్శి మురళీమోహన్ తన సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన ్నందున గోడలపై వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, రాజకీయ నాయకులవి రాయకూడదన్నారు. కావాలని ఎవరైనా కోడ్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మునుగోడు టికెట్ ముమ్మాటికీ చల్లమల్లకే " అభయహస్తం"

*మర్రిగూడ,12అక్టోబర్,ప్రభాతవార్త:*



మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి టికెట్ ముమ్మాటికీ చల్లమల్ల కృష్ణారెడ్డికే ఖరారు అయ్యిందని ,పిసిసి నుండి వంద శాతం ఉప ఎన్నికల్లో అభయ హస్తం ఇవ్వబడిందని నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం జైపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మర్రిగూడ విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ , కమ్యూనిస్టుల పొత్తులో భాగంగా మునుగోడు నుండి సిపిఐకి పోతుందనే అపోహలు నమ్మవద్దని తెలిపారు. కాంగ్రెస్ కంచుకోటగా పేరున్న మునుగోడుకు కాంగ్రెస్ అభ్యర్థి చల్లమల్ల కృష్ణారెడ్డి గెలుపుకోసం కార్యకర్తలు , నాయకులు , సైనికుల్లా కృషి చేయాలని కోరారు.

## అధిక సాంద్రత పద్దతిలో పత్తిసాగుపై క్షేత్ర దినోత్సవం

*చండూరు రూరల్,12అక్టోబర్,ప్రభాతవార్త:*

జాతీయ పత్తి పరిశోధన సంస్థ నాగపూర్ వారి ఆధ్వర్యంలో త్రిపురారం మండలంలోని కెవికె కంపసాగర్ నూజివీడు కంపెనీవారు దోనిపాముల గ్రామం చండూరులో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై క్షేత్ర దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ ఈ పద్ధతిలో పత్తి సాగులో మెలకువలు ,చమత్కార్ మందు పిచికారి , సస్య రక్షణ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కలిగించారు. అదే విదంగా కెవికె కంపసాగర్ విస్తరణ విభాగంనుండి ఎస్ పల్లవి కెవికె వారు నిర్వహించే క్షేత్ర ప్రదర్శన, కుటీర పరిశ్రమల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బి.చక్రవర్తి, నూజివీడు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కార్తీక్ విజయ్ ,కంపెనీ ఉద్యోగులు ,రైతులు పాల్గొన్నారు.



# ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలో ఉంటా



భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండటౌన్ ,12అక్టోబర్,ప్రభాతవార్త :** ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని భువనగిరి ఎంపి,కాంగ్రెస్ పార్టీ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం కనగల్ మండలం దర్వేశిపురంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులకోసం ప్రధాని, కేంద్రమంత్రులను కలిస్తే బిజెపి పార్టీలోకి వెళుతున్నట్లు దుష్ప్రచారం జరుగుతోందని, తాను ప్రాణం పోయిన పార్టీ మారేది లేదని, తాను చనిపోయినా తన శవంమీద కాంగ్రెస్ పార్టీ జెండానే ఉంటుందని అన్నారు. పోలీస్ ,ఇతర అధికారులు అధికార పార్టీ అడుగులకుమడుగులు వత్తుతున్నారని ,అధికార దుర్వినియోగం చేయవద్దని, గౌరవాన్ని పెంచేలా పనిచేయాలని అన్నారు.ప్రజలు దసరా పండుగ ఆనందోత్సాలతో జరుపుకోవాలని కోరారు.మంత్రి కెటిఆర్ కాంగ్రెస్ పార్టీపై నోటికివచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ,పార్టీని, సోనియాగాంధీని విమర్శించే స్థాయి అతనికి లేదన్నారు.తనకు ఈ రాజకీయ జీవితం ఇచ్చిన నల్లగొండ నియోజవకవర్గాన్ని మరిచిపోలేనని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక ఆరు గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని హామి ఇచ్చారు. ఈ నెల 15న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మొదటి జాబితా ప్రకటించడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారి విజయం సాధించి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ ఆరు గ్యారెంటీ స్కీంల కరపత్రాలను ఆవిష్కరించారు.

# మిర్యాలగూడ డివిజన్‌లో వాహన తనిఖీలు

### 11లక్షల 31వేల నగదు, 35 లీటర్ల లిక్కర్ పట్టివేత



**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహనాల తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడింది. గురువారం డివిజన్ వ్యాప్తంగా 11లక్షల 31వేల నగదు, లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ డిఎస్‌పి కె.వెంకటగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని ఒన్‌టౌన్ పరిధిలోని ఈదులగూడెం చౌరస్తా వద్ద రూ.1.41 లక్షలు, టూటౌన్ పరిధిలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద రూ.9లక్షలు, వేములపల్లి మండల కేంద్రంలోని ఎన్ఎస్‌పి క్యాంపు వద్ద 10వేల విలువ గల 35లీటర్ల మద్యం, వాడపల్లి సరిహద్దుచెక్‌పోస్టు వద్ద రూ.90వేలు పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదును జిల్లా ట్రెజరరీకి అప్పగించినట్లు తెలిపారు. అదే విధంగా లిక్కర్‌ను మిర్యాలగూడ ఎక్సైజ్ పోలీసులకు అప్ప గించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్, ఎస్ఐ శ్రీను నాయక్, టూటౌన్ సిఐ నర్సింహ్మారావు, ఎస్ఐ కృష్ణయ్య, వాడపల్లి, వేము లపల్లి ఎస్ఐలు మామిడి రవికుమార్, దాచేపల్లి విజయ్ కుమార్‌లున్నారు.

# 16న సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయండి

### భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

**వలిగొండ, ప్రభాతవార్త :** ఈ నెల 16న భువనగిరిలో జరిగే ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీర్వాద మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక దేవీక్షగార్డెన్‌లో వలిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి కేసిఆర్‌తోనే తెలంగాణ ఏర్పడిన తరువాతన సబ్బండ జాతులు, సబ్బండ మతాలు అభివృద్ధి చెందాయని, కులవృత్తిదారులు, రైతులు, మహిళలు, వ్యాపారస్తులు, విద్యార్థులంతా సంతోషంగా ఉండడానికి కారణం ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు. 2014 నుండి నేటి వరకు భువనగిరి నియోజకవర్గాన్ని కేసిఆర్ సహకారంతో ఎంతో అభివృద్ధి పరిచానని, ముఖ్యంగా వలిగొండ మండలాన్ని భువనగిరి నియోజకవర్గంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని, ఎవరైనా తెలిసో తెలియకనో కొన్ని పొరపాట్లు చేయడం సహజమేనని, అదే కొవెలో నేను ఏమైనా పొరపాట్లు చేసినట్లుయితే మన్నించాలని, తిరిగి అలాంటి అవకతవకలు కలుగకుండా చూసుకుంటానని అన్నారు. పార్టీ కార్యకర్తలంతా నా కుటుంబం అని, ఎవ్వరికి ఏ ఆపద వచ్చిన నేను ఉన్నానని భరోసానిచ్చారు. రాబోయే ఎన్నికల్లో వలిగొండ మండలమే అత్యధిక మెజార్టీ తీసుకు రావడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఇక్కడ ఉన్న పెద్ద నాయకుడు బీఆర్ఎస్ పార్టీలోకి ఇట్ల వ్చి అట్ల వెళ్ళాడని, అతడు ఎందుకు వచ్చాడో .. ఎందుకు వెళ్ళాడో ఎవ్వరికి అర్థం కాలేదని ఎద్దేవా చేశారు. భువనగిరిలో ఎమ్మెల్యేగా గెలువాలంటే దమ్ము, ధైర్యం ఉన్న నాయకుడు కావాలి తప్ప ఎవ్వరికి సాధ్యం కానిదని పరోక్షంగా విమర్శించారు. వలిగొండ మండలంలా గ్రామాల అభివృద్ధిలో భాగంగా మరో మండలం వేములకొండను కూడా



మండలంగా కేసిఆర్ ప్రకటించారని, దీనిలో ఆ ప్రాంత గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. వలిగొండ మండల అభివృద్ధి చెందుతాయని అన్నారు. వలిగొండ మండలం అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధిలో నడిపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా రైతు కో.ఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ళ రాజవర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, మాజీ మత్స్యగిరిగుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మొగిళ్ళ శ్రీనివాస్, మండల రైతు కో.ఆర్డినేటర్ పడమటి మమత, మండల మహిళా విభాగం అధ్యక్షరాలు మద్దెల మంజుల, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సీటు కావాలంటే..
# రూ.35వేలు ఇవ్వాల్సిందే..

### –మధ్యవర్తిగా మ్యాథ్స్ టీచర్..20వేలు ఇస్తామన్నా..కనికరించని వైనం.

### –ఇదేమిటని ప్రశ్నిస్తే..టీచర్ భర్త దౌర్జన్యం

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 12 ప్రభాతవార్త** :గురుకులంలో తన కుమార్తెకు సీటు కావాలని ఓ నిరుపేద గిరిజనుడు వినతి చేసుకుంటే..రూ.35వేలు లంచంగా ఇస్తే..సీటు ఇస్తామంటూ చెప్పిన ప్రిన్సిపాల్, మధ్యవర్తిగా మ్యాథ్స్ టీచర్ పుష్పను పురమాయించారు. బదిలీ సీటు కోసం అంత డబ్బు ఇవ్వలేమంటూ రూ.20వేలు ఇస్తామని బ్రతిమిలాడినా..కనికరించని వైనం మిర్యాలగూడ పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో గురువారం వెలుగు చూసింది.బాధితుల కథనం ప్రకారం అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల గ్రామానికి చెందిన కరెంటోతు స్వామి కుమార్తె అక్షర ఐదవ తరగతిలో చేరేందుకు గురుకుల పాఠశాల ఎంట్రెన్స్ రాయగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి గురుకులంలో సీటు వచ్చిందని తెలిపారు. దూరంగా ఉండడంతో మిర్యాలగూడ పట్టణంలోని గురుకుల పాఠశాలకు బదిలీ చేయాలంటూ స్థానిక ప్రిన్సిపాల్‌ను కోరగా మ్యాథ్ టీచర్ పుష్ప రంగ ప్రవేశం చేసి ఇక్కడ సీటు కావాలంటే రూ.35వేలు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారని, చివరికి రూ.33వేలు ఇస్తేనే సీటు అంటూ తెలిపిందని బాధితులు అరోపించారు. అంత డబ్బులు ఇచ్చే స్థోమత లేదని, కనీసం ఓ పదివేలు తగ్గించి రూ.20వేలు ఇస్తామని వేడుకున్నప్పటికీ కనికరించకపోగా ఖచ్చితంగా డబ్బులు మొత్తం ఒకేసారి అప్పు చేసైనా చెల్లించాలంటూ హుకుం జారీ చేయడంతో ఇదే విషయాన్ని ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లగా ఏ మాత్రం పట్టించుకోక పోవడంతో ఇదేమి పద్దతి అంటూ తమపై పుష్ప భర్త స్కూల్ లోనికి వచ్చి తమను బెదిరించారని, సీట్లు ఇలాగే అమ్ముకుంటాం అంటూ, ఏం చేసుకుంటావో చేసుకోమంటూ దుర్భాషలాడారని బాధితులు తెలిపారు.

### గురుకుల సెక్రటరీకి ఎస్ఎఫ్ఐ నాయకుల ఫిర్యాదు:

గురుకులంలో సీటు కోసం డబ్బులు డిమాండ్‌చేసిన మ్యాథ్స్ టీచర్ పుష్ప, ప్రిన్సిపల్ శారదలపై చర్యలు తీసుకోవాలంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యద్శులు అకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్‌లు గురుకులాల ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌నికోలాస్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అక్రమాలకు పాల్పడుతున్న ప్రిన్సిపాల్, టీచర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దేవరకొండ ఖిల్లాపై బీజేపీ జెండా ఎగురవేయాలి

### కేంద్ర వ్యవసాయ శాఖ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శోభ కరంద్లాజే

**దేవరకొండ ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ప్రతి మండలంలో బీజేపీ బూత్ స్థాయి కమిటీలను నాయకులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకొని రాబోయే ఎమ్మెల్యే ఎన్నికలలో దేవరకొండ ఖిల్లాపై బీజేపీ జెండా ఎగరవేసే దిశగా ప్రతి కార్యకర్త పూర్తి సమయం ఇచ్చి పనిచేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శోభ కరంద్లాజే పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో నియోజకవర్గ కన్వీనర్ ఏటి కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేర్చి, 10 సంవత్సరాల కేసీఆరేన దుష్ట పాలనపై ప్రచారం నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వం నుండి పొందుతున్న సంక్షేమ పథకాల లబ్ధిదారులను నేరుగా కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసే విధంగా అభ్యర్థించాలని కార్యకర్తలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్జి, ఆంధ్రప్రదేశ్ బీజేపీ



ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి, ఇల్లా ఇన్చార్జీ ప్రదీప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, కేతావత్ లాలు నాయక్, తోటపల్లి రవికుమార్, గార్లపాటి జితేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, రాష్ట్ర నాయకులు కళ్యాణ నాయక్, పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, వివిధ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.